
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం 17, జులై 2024




## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

-జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్.



2 లో..

# గోదారి వరదల పై అధికారులకు అవగాహన సదస్సు

- గోదావరి వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయాలి..
- భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు..





2 లో..

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) - గోదావరి వరదల సమయంలో ప్రజలను అప్రమత్తంచెయ్యాలని భద్రాచలం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ ఆమోదరన్నారు. గోదారి ముంపు లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు ముందుగానే ఎత్తైన ప్రదేశాల్లో ఉన్న పునరవాస కేంద్రాల వద్దకు తరలించే విధంగా అధికారుల ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. గోదావరి ముంపు ప్రాంతాలలో విధులు నిర్వహించే అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని గోదావరి నీటిమట్టాన్ని అంచనా వేస్తూ సంబంధిత అధికారులతో సమన్వయముతో ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన తెలిపారు. మంగళవారం సబ్ కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జాతీయ విపత్తుల స్పందన దళం సారధ్యంలో గోదావరి వరదల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై, ఏడు మండలాల తాసిల్దారులు, సెక్టరల్ అధికారులు పోలీస్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## భద్రాచలం ఏరియా ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ల బదిలీలు రద్దు చేయాలి

- ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను భర్తీ చేయాలి..
- భద్రాచలం ఐ.టీ.డీ.ఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్‌కు సిపిఎం వినతి



2 లో..

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) - భద్రాచలం ఏరియా ప్రభుత్వ హాస్పిటల్‌లో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను భర్తీ చేయకుండ విధుల్లో ఉన్న డాక్టర్లను ప్రభుత్వం బదిలీలు చేయడం సరైనది కాదని వైద్యుల బదిలీలు రద్దు చేయాలని, ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఐ.టీ.డీ.ఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్‌కు వినతి పత్రం అందజేశారు..

## అరుణాచలం గిరి ప్రదర్శనకు ఖమ్మం నుండి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

–టిజిఎస్ ఆర్‌టిసి ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్



3 లో..

# గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

- జాతీయ ఆదివాసి పరివార్ నాయకులు శరత్, వెంకటేశ్వరరావు..

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంపదకు మూలాలుగా ఆదివాసీ ప్రాంతాలు ఉన్నాయని జాతీయ ఆదివాసి పరివార్ నాయకులు మాజీ జెడ్పిటిసి గుండు శరత్, మడకం వెంకటేశ్వరరావు అన్నారు. భద్రాచలం పట్టణంలోని గిరిజన భవనంలో జరిగిన జాతీయ ఆదివాసి పరివార్ సమావేశంలో వారు మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతాల నుంచే కరెంటు, బొగ్గు, ఇనుము, బాక్సైట్, యురేనియం, రంగురాళ్ళు, కలప, పొగాకు, మిరప, పత్తి విలువైన వాణిజ్యపంటలు అత్యధికంగా ఎగుమతి జరుగుతున్నాయన్నారు.




2 లో..

# గోదారి వరదల పై అధికారులకు అవగాహన సదస్సు




ఈ క్రమంలో ఆర్డీవో మాట్లాడుతూ గోదావరి వరదల ముంపుకు గురి అయ్యే మండలలో లోతట్టు ప్రాంతాల గ్రామాల ప్రజలకు ఎప్పటికప్పుడు అలర్ట్ చేయాలని ఆయన కోరారు జ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి జాతీయ విపత్తుల స్పందన దళం తరపున ఏడు మండలాలలో విధులు నిర్వహించే వివిధ శాఖల అధికారులకు సిబ్బందికి వరదల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన సదస్సులు నిర్వహించి, ప్రజలు,పశు వులు వరద తాకిడికి గురికాకుండ తీసుకోవలసిన ప్రత్యేకమైన జాగ్రత్తలపై మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో సలహాలు ,సూచనలు అందించారు. గోదావరి వరదలు గ్రామాలలో రాకముందే ముందు జాగ్రత్త చర్యగా తీసుకోవలసిన కార్యాచరణ వరదలలో గ్రామాలు మునిగితే తీసుకోవలసిన చర్యలపై ఈ విపత్తుల దళం అధికారులకు సహాయ సహకారాలు అందిస్తారని పేర్కొన్నారు. తాసిల్దారులు ప్రత్యేక తేదీలు నిర్వహించి గోదావరి వరదల విధులకు కేటాయించిన సిబ్బందిని అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రజలు, పశుసంపద వరదల వల్ల నష్టపోకుండా చూడవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. జాతీయ విపత్తుల స్పందన దళం నిర్వహించే అవగాహన సదస్సులో వారు ఇచ్చే సలహాలు సూచనలను తూచా తప్పకుండా పాటించి మన విధులు సక్రమంగా నిర్వహించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ విపత్తుల స్పందన దళం కమాండర్ భూపేందర్‌కుమార్, 7 మండలాల తాసిల్దారు, సిఐలు, ఎస్సైలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు




కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)– లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్ హెచ్చరించారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎల్ భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం 1994 ఆక్ట్ పీ.సీ .అండ్. పి. ఎన్ డి. టి. సంబంధించి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లో కమిటీ వారు కొన్ని ముఖ్య నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.ఎవరైనా ఈ యాక్ట్‌ను అతిక్రమించి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా సరైన కారణం లేకుండా అబార్షన్ నిర్వహిస్తే వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని, కమిటీ నిర్ణయించింది. ఎవరికైనా పర్మిషన్ ఇస్తే అన్ని రకాల ధ్రువపత్రాలు సమర్పిస్తేనే వారికి పర్మిషన్ ఇవ్వాలని నిర్ణయించారు .దీనిపై ప్రజలకు అవగాహన కల్పించుట కొరకు ఐయిసి మెటీరియల్ ప్రింట్ చేసి పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఓ ఎంసి హెచ్ డాక్టర్ చైతన్య, డాక్టర్ అనూష, అడ్వకేట్ పార్వతి, డాక్టర్ కోరా శ్రీ యాదవ్, డిపిఆర్ఓ ఎండి అజ్గర్ హుస్సేన్,ఎం.డి ఫైయాస్ మోహిద్దీన్ డిప్యూటీ, డెమో, పి శ్రీనివాసరావు డి.పి ఎం ఓ,టి. విజయ్ కుమార్ హెచ్ ఈ, పి.బేబీ హెచ్‌ఈ, తదితరులు పాల్గొన్నారు.

# దొంగను వెంబడించి పట్టుకున్న పోలీసులు..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**

ద్విచక్ర వాహనంపై పారిపోతున్న వ్యక్తిని వెంబడించి పోలీసులు పట్టుకున్న సంఘటన మంగళవారం మండలంలో జరిగింది. సబ్ ఇన్స్పెక్టర్ ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కట్టుగూడెం గ్రామంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎర్రగుంట గ్రామం వైపు నుండి ద్విచక్ర వాహనం వస్తుండగా సిబ్బంది ఆపు చేయగా ఆ వాహనం ఆపకుండా అతివేగంగా వెళ్ళింది. అ ద్విచక్ర వాహనాన్ని సిబ్బంది వెంబడించి పట్టుకొని వాహనంపై ఉన్న వ్యక్తిని విచారించగా చింతల గోపాలరావు , పోలంపల్లి గ్రామం, వత్సవాయి మండలం కృష్ణా జిల్లా చెందినవాడని, ఈనెల 10వ తేదీ పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ బురుగుగూడెం గ్రామంలో తాళం వేసిన ఇంటి లోకి ప్రవేశించి దొంగతనం చేసి అట్టి బంగారాన్ని కొత్తగూడెం పరిశీల ప్రాంతాల్లో విక్రయించేందుకు వెళ్తున్నాడని అంగీకరించినాడని. ఆ వ్యక్తిని అదుపులకు తీసుకొని 7 గ్రాముల బంగారం 10 వేల రూపాయల నగదును రికవరీ చేసి , రిమాండ్ నిమిత్తం కొత్తగూడెం కోర్టుకు తరలించామన్నారు.

# భద్రాచలం ఏరియా ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ల బదిలీలు రద్దు చేయాలి



ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బాల నర్సారెడ్డి, గడ్డం స్వామి, శరత్ మాట్లాడుతూ భద్రాచలం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్గడ్ 4 రాష్ట్రాలకు సరిహద్దుగా ఉన్నదని, భద్రాచలం ఏజెన్సీకి కేంద్రంగా ఉందన్నారు. భద్రాచలం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి ఆనాటి ఎమ్మెల్యేలు కుంజా బొజ్జి, సున్నం రాజయ్య కృషితో 200 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చెందిందని గుర్తుచేశారు. 200 పడకల ఆసుపత్రిలో వైద్యులు, నర్సింగు, పారామెడికల్, అడ్మినిస్ట్రేషన్ విభాగాల్లో మొత్తం 207 పోస్టులు ఉండగా అందులో రెగ్యులర్, కాంట్రాక్టర్ ప్రాతిపదికన 117 మంది మాత్రమే పని చేస్తున్నారన్నారు. 90 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. వైద్యులు 69కి గాను 17 మంది రెగ్యులర్‌గా, 23 మంది కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారని ఇంకా 29 మంది డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, నర్సింగ్‌పోస్టులు 53 మందికి 23 మంది మాత్రమే పనిచేస్తున్నారని మిగతా 39 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయకుండా ఉన్న సిబ్బందిని బదిలీ చేయడం సరికాదని అన్నారు. తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యుల బదిలీలు నిలుపుదల చేసి ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని వారు కోరారు. వినతి పత్రం అందించిన వారిలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ.నర్సారెడ్డి, బండారు శరత్ బాబులు ఉన్నారు.

# గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

వీటి ద్వారా వేల కోట్ల రుపాయిల ఆదాయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వీటి ద్వారా వస్తుందని, కాని ఆదివాసీల అభివృద్ధికి, ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి కేటాయించటం లేదని వాపోయారు. ఏజెన్సీ ప్రాంతాలు తమ అస్థిత్వాన్ని కోల్పోతున్నాయని, సమాజం అభివృద్ధి చెందటం అంటే ఆదివాసీలు అభివృద్ధి చెందకుండా సమాజం అభివృద్ధి చెందినట్లు కాదన్నారు. నేటికి ఆదివాసులు మానవ అభివృద్ధి సూచికలు, మౌళిక వనరుల అభివృద్ధి సూచికలలో సమాజంలో అట్టడుగున ఉన్నారని, రిజర్వేన్లు, ప్రభుత్వ పథకాలుఆదివాసులకు చేరక పోవటం, నకిలీ ధృవీకరణ పత్రాలతో ప్రభుత్వ ఉద్యోగాలు, బినామీ పేర్లతో సంక్షేమ పథకాలు దళారులుకాజేస్తున్నారని విరుచుకపడ్డారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సంక్షేమ పథకాలు, రక్షణ చట్టాలను పాలకులు చిత్తశుద్ధితో అమలు చేయడం లేదని ,ఆదివాసీలు స్వేచ్ఛ, సమానత్వం కావాలని, భూమి, నీరు, అడవి తదితర సహజ వనరుల కోసం అనేక శతాబ్దాలుగాఉద్యమాలు చేస్తున్నా, ఫలితం లేకుండా పోతుందని ,బ్రిటీష్ ప్రభుత్వం ఆదివాసీలకు కొన్ని రక్షణ చట్టాలు ఏర్పాటు చేసిందని స్వాతంత్రం,అనంతరం భారత ప్రభుత్వం వాటిని యధాతదంగా ఆమోదించింది.




భారత రాజ్యాంగంలోని అధికరణ 244 ప్రకారం ఐదవ షెడ్యూల్డ్లో ఏర్పాటు చేసారు. భారత రాజ్యాంగం ఐదవ షెడ్యూల్డ్ నే "రాజ్యాంగంలో మరో రాజ్యాంగం" గాపేర్కొంటుందని, ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాలనే షెడ్యూల్డ్ ప్రాంతాలు లేదా ఏజెన్సీ ప్రాంతాలుగా పేర్కొంటున్నారు. గిరిజనుల అభివృద్దే లక్ష్యంగా 1996 లో " పీసా"(పిఈఎస్ఏ) పంచాయతీ ఎక్స్టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియా షెడ్యూల్డ్ ప్రాంతంలో విస్తరించిన పంచారాజ్ చట్టాన్ని ప్రభుత్వం అమలు చేసింది కాని ప్రభుత్వ అధికారులుజనరల్ పంచాయితీ రాజ్ చట్ట నిబంధనలను షెడ్యూల్డ్ ప్రాంతంలో అమలు చేస్తున్నారని, గిరిజన చట్టాలకు విలువ లేకుండా అధికారులు చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు.. స్వచ్ఛంద సంస్థలు వాటిపై పర్యవేక్షణ మద్యపాన నిషేధం అమ్మకాలపై నిర్ణయాధికారము వడ్డీ వ్యాపారం నియంత్రణ గ్రామస్థాయిలో వివాదాల పరిష్కరించుకోవడం అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2005 ఎస్టీఆర్ 1/59. ఎల్ టి ఆర్ 11 70 ప్రకారం చట్ట విరుద్ధంగా అన్యక్రాంతమైన ఆదివాసీల భూమిని తిరిగి ఆదివాసులకు అప్పగించడం పట్లఅధికారాలు రాజ్యాంగం విరుద్ధంగా చేస్తున్నారని ధ్వజమెత్తారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్టీలుగా గుర్తించిన లంబాడీలను తెలంగాణ ప్రాంతంలో కూడా ఎస్టీలుగా గుర్తిస్తూ 76 రాజ్యాంగ విరుద్ధంగా చేర్చిన లంబాడీల తొలగించేందుకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్రంలో కొత్తగా వాల్మీకు బోయ కైతా లంబాడీలను ఎస్టీ జాతిలో చేర్చడానికి ప్రభుత్వం ఉత్సవం చూపుతున్నదని వెంటనే ప్రభుత్వ వెనుకకు తీసుకోవాలని కోరారు. తెగల మధ్య వైరుధ్యం పెరిగేల ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని, దశాబ్దాల కాలము నాటినుండి అడవులను ఆధారం చేసుకొని జీవిస్తున్న ఆదివాసి బిడ్డలకు న్యాయం జరిగేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కోవా దవలత్‌రావు, మోకాసి, సోడా వెంకటేశ్వర్లు, సాయిబాబు, కొమరం అనీలుకుమార్, ఊరికే రవి, కురుస నరేష్, భాస్కర్, ప్రసాదు, జ్యోతి బాస్, రాధా, బేబీ, నాగమణి, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, ఒరిస్సా, ఛతీష్‌ఘడ్ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 17, జులై 2024

# మున్సిపాలిటీ ఖజానాకు గండి కొడితే ఉపేక్షించేది లేదు




**– టిపిసిసి సభ్యులు జేబీ శౌరి**

కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– కొత్తగూడెం మున్సిపాలిటీలో ఇటీవల కాలంలో అనేక రకాలుగా నిధులు దుర్వినియోగం జరుగుతున్నాయని టిపిసిసీ సభ్యులు, రాష్ట్ర ఎస్సి సెల్ కన్వీనర్ జేబీ శౌరి అన్నారు. ఇటీవల మున్సిపాలిటీ పరిధిలోగల వారాంతపు సంత టెండర్ ప్రక్రియ నిర్వహించాల్సిన కనీస పద్ధతులు పాటించకుండా ఏకపక్షంగా నిర్వహించడం జరిగిందని టెండర్ పిలిచే ముందు పాటించవలసిన కనీస నిబంధనలు అయిన పాటించలేదన్నారు. టెండర్ ప్రక్రియను అత్యధిక సర్కులేషన్ ఉన్నటువంటి పేపర్లలో ప్రకటన చేయలేదని, మైక్ సెట్ పెట్టి మున్సిపాలిటీ మొత్తం ప్రచారం చేయవలసినటువంటి బాధ్యత విస్మరించరన్నారు. ఇలాంటి నిబంధనలు ఏమి కూడా పాటించకుండా ఇష్టానుసారంగా ప్రక్రియ నిర్వహించారన్నారు. వారాంతపు సంత పూర్వం రూ 50 లక్షలు అంతకు పూర్వం రూ 70 లక్షల వరకు కూడా పాట జరిగిందని కానీ ఈసారి రూ 8 లక్షలకు మాత్రమే వారాంతపు సంత పాట అయినట్లుగా మున్సిపల్ అధికారులు ప్రకటించడం చాలా విచిత్రంగా ఉందన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీకి ఇంత పెద్ద ఎత్తున నష్టం జరుగుతుంటే చోద్యం చూస్తున్నట్లు మున్సిపల్, పాలకవర్గం సంబంధం లేనట్టుగా అలాగే అన్ని విషయాలపై సమన్యాయం చేయవలసిన కమిషనర్ అంటి అంటనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. మున్సిపాలిటీలో అనేక రకాలుగా అక్రమాలు జరుగుతున్నదున దీనిపై సమగ్ర విచారణ చేసి టెండర్ రద్దుచేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ అదనపు కలెక్టర్ విద్యా చందనకి నివేదిక సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కూసపాటి శ్రీనివాస్, కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, చుంచుపల్లి ఎస్సీ సెల్ నాయకులు భూపతి అశోక్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎలకపల్లి లక్ష్మయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు తుంపూరి శివ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

**– సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర్లు డిమాండ్...**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాచలం డివిజన్ సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ నాయకులు సాధన పల్లి సతీష్ అధ్యక్షతన ముఖ్యుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత వారం రోజులుగా వర్షాలు బాగా పడుతున్నాయని ముఖ్యంగా భద్రాచలంలో వర్షాల కారణంగా కాలనీలలో వర్షపు నీరు బాగా చేరి దోమలు స్వైర విహారం చేస్తున్నాయని దోమల వల్ల డెంగ్యూ అనేక విష జ్వరాలు వస్తాయని అధికారులు వెంటనే స్పందించి భద్రాచలం పట్టణంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి ప్రతి కాలనీలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా భద్రాచలం గ్రామపంచాయతీ అధికారులు దృష్టి పెట్టి ప్రతి కాలనీలో దోమల పిచికారి చేయాలని తద్వారా విష జ్వరాలు రాకుండా ప్రజలను కాపాడొచ్చు అని అన్నారు. భద్రాచలం అన్ని కాలనీలలో బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లాలన్నారు. అదేవిధంగా భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో డెంగ్యూ మరియు విశ జ్వరాలకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ పత్రికా ప్రకటన విడుదల చేసిన వారిలో చిట్టిపోతుల కృష్ణయ్య, పితాని మనసే, కుక్కిరేణి అశోక్ కుమార్ ,కంభం మెట్టు శ్రీనివాస్ ,సాగర్, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైడే కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలి



**– మండల వైద్యాధికారిని డాక్టర్ తనూజా**

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– గ్రామాల్లో డ్రైడే కార్యక్రమాన్ని పగడిబందీగా నిర్వహించాలని చంద్రుగొండ మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా సూచించారు. మంగళవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా చంద్రుగొండ గ్రామపంచాయతీ అయ్యన్నపాలెం గ్రామంలో మండల వైద్యాధికారులు డోర్ టు డోర్ తిరిగి డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఉన్న నిలువ నీటిని తొలగించారు. గ్రామంలో కొంతమంది నిర్లక్ష్యంగా నీటిని నింపి వదిలేయడంతో ఎక్కడిక్కడ లార్వా పేరుకుపోవడం నీళ్లలో దోమల గుడ్లను గుర్తించడం జరిగిందన్నారు. దీనివల్ల దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రామస్తులు సీజన్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మురుగునీరు లేకుండా చూసుకోవాలన్నారు. అలాగే ప్రతి మంగళవారం, శుక్రవారం మీ ఇండల్లో ఉన్న పాత నీటిని తొలగించి కొత్తనీటిని నింపుకోవాలన్నారు. ఇలా చేయడం వల్ల వ్యాధులు దరి చేరవన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ పద్మ, సుమతి, హెల్త్ అసిస్టెంట్ శ్రీను, ఏఎన్ఎంలు పుల్లమ్మ, రాధ, ఆశా రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

# అరుణాచలం గిరి ప్రదర్శనకు ఖమ్మం నుండి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**–టిజిఎస్ ఆర్‌టిసి ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–గురు పౌర్ణమి సందర్భంగా ఖమ్మం ఆర్టీసీ డిపో నుండి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్,అరుణాచలం గిరి ప్రదర్శన కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులను ఈనెల 19 న నడపనున్నట్లు టీజీ ఎస్ ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ తెలిపారు. భక్తజనులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని దైవ చింతనతో పాటు విహార, వినోదాన్ని పొందాల్సిందిగా వారు కోరారు. ఖమ్మం నుండి టికెట్ మనిషికి రూ.4,190 గా నిర్ణయించామని, ఈనెల 19 సాయంత్రం 7 గంటలకు ఖమ్మం కొత్త బస్టాండ్ నుండి బస్సు బయలుదేరి 20వ తేదీ కాణిపాకం, 21న గోల్డెన్ టెంపుల్, 22 అరుణాచలం దేవాలయాలను సందర్శించి గిరి ప్రదర్శన అనంతరం తిరుగు ప్రయాణం ఉంటుందని ఆయన తెలిపారు. వివరాలకు 9959 225958 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చునని సరీరాం తెలిపారు.

# ఘనంగా సీత్ల పండుగ వేడుకలు.

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– మండలపరిధిలోని సీతా నగర్ కాలనీలో సీత్లా పండుగ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పాడి పంటలు బాగుండాలని, వర్షాలు పడి పంటలు బాగా పండాలని బంజారాలు ఈ పండుగను జరుపుకుంటారు. ఇందులో భాగంగా సీతా నగర్ కాలనీ వాసులు ఈ పండుగను ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఇది ఇలా ఉండగా ప్రకృతి ని పూజించే ఏకైక పండుగగా సీత్లా పండుగ ప్రసిద్ధి. ఈ కార్య క్రమంలో గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు గుగులోత్ శంకర్, మాలోత్ కృష్ణ, కేలోత్ ప్రేమ్ కుమార్, ఆంగోత్ రమేష్, చల్ల వెంకన్న, మోతిలాల్, కాంతారావు, గుగులోతు వంశీ తదీతరులు పాల్గొన్నారు.



# తక్షణమే జీవో నెంబర్ 10ని రద్దు చేయాలి

**–టీచర్స్‌కి రూ 2 లక్షలు, హెల్పర్స్ కు రూ 1లక్ష కొత్త జీవో జారీ చేయాలి**

**–రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ**



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– సిఐటియు ఆధ్వర్యంలో 11 రోజులుగా కొనసాగుతున్న అంగన్వాడి రిలే దీక్షలను రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం మాటలతోటి స్లోలింగులతోటి మభ్య పెట్టాలని చూస్తుందని, మాటలు కాదు తక్షణమే జీవో నెంబర్ 10ని రద్దు చేసి టీచర్స్ కి రూ 2లక్షలు, హెల్పర్స్ రూ 1లక్ష ఇస్తూ కొత్త జీవో జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ తో సహాయకులతో అనేక సేవలు చేయించుకొని రిటైర్మెంట్ సమయంలో మెరుగైన రిటైర్మెంట్ ఇవ్వక పోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా వారి న్యాయమైన డిమాండ్స్ ను పరిష్కరించాలని. వారి పోరాటానికి మా రైతుల సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. అనంతరం అంగన్వాడి జిల్లా కార్యదర్శి జి పద్మ మాట్లాడుతూ సమ్మె కాలము హామీలు అమలు చేయాలని వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలని వాలంటరీ రిటైర్మెంట్స్ సౌకర్యం కల్పించాలన్నారు. కొత్త జీవో జారీ చేసే అంతవరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కే సత్య, అంగన్వాడీలు ఎల్లమ్మ, దేవులి, సాయమ్మ, రాజమ్మ, అనూసూర్య, తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో మొక్కలు నాటిన ఎంపీపీ సుజాత



అశ్వాపురం,సూర్య (మేజర్‌న్యూస్)- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం అశ్వాపురం తహశీల్దార్ కార్యాలయ ఆవరణలోని క్రీడా ప్రాంగణంలో ఎంపీపీ ముత్తినేని సుజాత మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ స్వర్ణలత, ఎంపీడీఓ వరప్రసాద్, ఎంపీఓ భూక్య శ్రీనివాస్, ఏపీఓ నాగ సీతారాములు, జిల్లా, మండల కో ఆప్షన్ షరిపుద్దిన్, ఖదీర్, ఎంపిటిసి ల ఫోరం అధ్యక్షుడు కమటం నరేష్, మండల ఎంపిటిసిలు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం




అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)-అశ్వాపురం మండల కేంద్రంలోని రైతువేదికలో ఎంపీపీ ముత్తినేని సుజాత అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ వర్షాకాలంలో గ్రామాల్లో ప్రజలకు వచ్చే పలు ఆరోగ్య సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని అధికారులకు తెలియజేసారు. మండలంలోని పలు సమస్యలపై అధికారులతో మాట్లాడారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వరప్రసాద్, తహసీల్దార్ స్వర్ణలత, యూడీసీ పద్మావతి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండీ షరీఫ్, ఏంటీసీలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పామాయిల్ తోటలసాగు రైతులకెంతో మేలు

ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – పామాయిల్ తోటలు పెంపకం ద్వారా రైతులు ఎక్కువ దిగుబడి సాదించ వచ్చునని ఖమ్మం జిల్లా వ్యవసాయాధికారులు బాలకృష్ణ, స్రవంతి అన్నారు. మంగళవారం మండల వ్యాప్తంగా సాగులో ఉన్న పామాయిల్ తోటలను పరిశీలించారు. ఈ మేరకు మండలకేంద్రంలోని మద్దెల వెంకటేశ్వర్లు అనే రైతు ఐదు ఎకరాల్లో సాగు చేస్తున్న పామాయిల్ తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు వెంకటేశ్వర్లు ను ప్రత్యేకంగా అభినందించారు. మున్ముందు రైతులందరూ పామాయిల్ తోటలు విరివిగా వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ఉపేందర్,కరకపల్లి సుదాకర్, పానుగంటి సతీష్,తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీల రిజర్వేషన్లు ఎక్కడా.?

- మణుగూరు ఆదివాసీ జేఏసీ డిమాండ్
-సింగరేణి ఏజెన్సీలో ఒప్పందాల ప్రకారమే ఉద్యోగుల ఎంపిక జరగాలి
-సింగరేణి కొలువుల్లో స్థానికుల ప్రాధాన్యత కలిపించాలి
- భూ ఒప్పందాల ప్రకారం వ్యవహరించకపోతే సింగరేణికి ఆదివాసీల భూములు ఇచ్చేదే లేదు



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్) – మండలంలోని సింగరేణి పాఠశాలలో తాత్కాలిక నియమక ఉపాధ్యాయ ఉద్యోగాలకు స్థానిక ఆదివాసీలకు ప్రాధాన్యత ఇస్తూ, ఆదివాసీలలో ప్రతిభావంతులైనటువంటి అర్హులైన నిరుద్యోగ యువతను తీసుకోవాలని మణుగూరు ఆదివాసీ జేఏసీ డిమాండ్ చేయడం జరిగింది.మంగళవారం జేఏసీ నాయకులు మాట్లాడుతూ మణుగూరు లోని సింగరేణి ప్రభావిత ప్రాంతాలలో ఉన్నటువంటి ఆదివాసీలు, సింగరేణి అభివృద్ధి కొరకై కార్పొరేట్ సంస్థలకు వారసత్వంగా వస్తున్నటువంటి తరతరాల పట్టా భూములను, పంట పొలాలను వనరులను, వారి జీవన ఖనిజ సంపదను, ముందు తరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సింగరేణి అభివృద్ధికి ఎంతగానో ఆదివాసీలు సహకరిస్తున్నారు. తరతరాలుగా నమ్ముకున్న భూములను వదులుకొని, ఉపాధి లేక ఎంతోమంది నిరుద్యోగ యువత వలస బాటలు చేపడుతూ కూలీలుగా జీవనోపాధి కోల్పోయి జీవితాలను విచ్ఛిన్నం చేసుకోవడం జరుగుతుంది. కాబట్టి ఎంతో విలువైన మా తాత ముత్తాతల భూములను ఒక ఒప్పందం ప్రకారం సింగరేణికి ఇవ్వడం జరుగుతుంది. అలాంటప్పుడు ఒప్పంద ప్రకారం స్థానికంగా ఉన్నటువంటి ఆదివాసీలకు ప్రాధాన్యత కల్పిస్తూ ఉద్యోగ భృతి ఇవ్వాలని ఈ సందర్భంగా సింగరేణి యాజమాన్యంను మణుగూరు ఆదివాసీ జేఏసీ నాయకులు కోరారు.

# అంబులెన్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### -ప్రభుత్వ అంబులెన్స్ వాహనాలను తనిఖీ చేసిన జిల్లా అధికారి ఏలేటి ప్రణయ్



జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108,102 వాహనాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమర్జెన్సీ మెడికల్ ఎక్సిక్యూటివ్ అధికారి ఏలేటి ప్రణయ్ కుమార్ మంగళవారం అకస్మికంగా తనిఖీ చేసారు. తనిఖీలో భాగంగా 108 వాహనం లోని మెడికల్ పరికారాల పనితిరును ఎమర్జెన్సీ మందుల కాలపరిపితిని పరిశీలించారు. అంబులెన్స్ వాహనం పత్రాలను పరిశీలించారు. సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియర్ రవి, పైలట్ శ్రీనివాస్ లకు తగు సూచనలు చేసారు. మండలంలోని ప్రజలు 108, 102 వాహనాలను అత్యవసర సేవలకు వినియోగించుకోవాలని సూచించారు. మండల పరిధిలోని ప్రజలు అధికంగా వ్యవసాయ పనులు చేస్తుంటారని, ఆ క్రమంలో పాము కాటుకు గురైయ్యే సందర్భాలు ఉంటాయని, అలాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అంబులెన్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తరచూ అకస్మిక తనిఖీలు జరుగుతాయని అయన తెలిపారు.

## మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శించిన ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు



పాల్వంచ, సూర్య(మేజర్‌న్యూస్)- పాల్వంచలోని మైనార్టీ గురుకుల పాఠశాలను ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్ మంగళవారం సందర్శించి విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని సదుపాయాలు అందుతున్నాయని, గురుకుల సిబ్బంది పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి చదివిస్తూ, వారిలో నైపుణ్యాన్ని పెంచుతున్నారన్నారు. తరగతి గదులు, వంట గదులు, కంప్యూటర్ శిక్షణ తదితర వాటిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

## గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలి



గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) – వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు అయిందని వర్షాలు పడటం మూలంగా గ్రామాలో సీజనల్ వ్యాధులు (అంటువ్యాధులు) వస్తున్నాయని వీటిని అరికట్టాలని, గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని పివైఎల్ జిల్లా కార్యదర్శి పర్షిక రవి కోరారు. ఈ మేరకు మంగళవారం వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ప్రభుత్వ వైద్యులు మనిష్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండాల పీహెచ్సీలో పాముకాటు, తేలుకాటు మందులు స్టోర్‌లో పెట్టాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రత్యేకంగా మహిళ డాక్టర్ను నియమించాలని, కోడవటంచ గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మించాలని, గుండాల మండలంలో ప్రమాదవశాత్తు ఎవరైనాచనిపో పోతే వారిని ఇల్లందు తీసుకెళ్లాలంటే పది,పదిహేను వేల రూపాయలు ఖర్చవుతున్నాయని జిల్లా వైద్య అధికారి (డిఎంహెచ్‌వో) స్పందించి గుండాల పిహెచ్‌సిలోనే పోస్టుమార్టం సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ మండల అధ్యక్షులు తాటి రమేష్, మండల నాయకులు కల్తీ ప్రమోద్, ఆరేం రామారావు, కల్తీ పగడయ్య, ఇసం రమేష్, ప్రభాకర్, భాస్కర్, ప్రసాద్, గిరి, పోతయ్య తదితరులు పాల్గొన్నారు.

## బడికి వెళ్ళమన్నందుకు విద్యార్థిని ఆత్మహత్య



గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) – బడికి వెళ్ళమని కుటుంబ సభ్యులు మందలించినందుకు విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకున్నది. సాయనపల్లి గ్రామానికి చెందిన తోలం నిహారిక (13) ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు తమ గ్రామంలోనే చదువును అభ్యసించింది. ఎనిమిదవ తరగతిలో గుండాల కస్తూరిబా పాఠశాలలో జాయిన్ అయింది. రెండు రోజుల క్రితం హోమ్ సిక్ పై ఇంటికి వెళ్లింది. అనంతరం పాఠశాలకు పాఠశాలకు వెళ్ళమని కుటుంబసభ్యులు మందలించడంతో మంగళవారం ఉదయం ఇంట్లోని పురుగుమందును సేవించింది. గమనించిన కుటుంబసభ్యులు 108 ద్వారా గుండాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్య సేవ నిమిత్తం 108 ద్వారా కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తున్న తరుణంలో మృతి చెందింది. గుండాల ఎస్సై రాజమౌళి కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందు తరలించి దర్యాప్తు చేపడుతున్నారు.

# మిషన్ భగీరథ ఉద్యోగులకు వేతనాలు చెల్లించండి సారూ..?

### గత నాలుగు నెలలుగా వేతనాలు రాక నానా తంటాలు

### దిక్కు తోచని స్థితిలో మిషన్ భగీరథ ఉద్యోగులు

### మిషన్ భగీరథ ఉద్యోగులను ఆదుకోవాలన్న బి ఆర్ టి యు డివిజనల్ ప్రధాన కార్యదర్శి గొర్రెపాటి వేణు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూలై 16 :** అసలే చాలీచాలని వేతనాలు నెలసరి వేతనం అందిన కనీస దినసరి ఖర్చులకు కూడా సరిపోని పరిస్థితి లో కుటుంబ పోషణ కోసం ఉద్యోగ బాధ్యత నెరవేర్చుకుంటూ నిరంతరం కష్టపడుతున్న మిషన్ భగీరథ ఉద్యోగులకు నాలుగు నెలలు గడిచిన వేతనాలు ఇవ్వకపోవడంతో వారి కుటుంబం ఆర్థిక సంక్షోభంతో తాండవిస్తుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఎల్ అండ్ టి సంస్థ యాజమాన్యాలతో చర్చించి వేతనాలు అందించేలా కృషి చేయాలని కల్లూరు డివిజన్ బి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి గొర్రెపాటి వేణు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియా మాట్లాడుతూ మిషన్ భగీరథ ఉద్యోగుల నుండి ప్రతినెల పిఎఫ్ రూ,1500 నుండి రూ 1800 వరకు కటింగ్ చేస్తూన్న ఎల్ అండ్ టి సంస్థ వేతనాలు మాత్రం నెల నెల ఎందుకు ఇవ్వటం లేదని అన్నారు. నెలల తరబడి ఆలస్యం చేయడం వెనుక ఆంతర్యమేంటని వారు ప్రశ్నించారు. కనీసం రోజు వారి ఖర్చులకు కూడా పైసలు లేక ఉద్యోగులు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇప్పటికే ప్రారంభమైన నూతన విద్యా సంవత్సరానికి పిల్లల చదువులకు కనీస అవసరాలను తీర్చలేక ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని అన్నారు. కిరాణ దుకాణాలలో సరుకులు అప్పు తెచ్చుకొని రోజులు గడిపేస్తున్నప్పటికి అప్పు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉద్యోగ రీత్య మిషన్ భగీరథ పైప్ లైన్ ల మరమ్మత్తుల కోసం వెళ్లాలంటే కనీసం పెట్రోల్ లేని దుర్భర పరిస్థితి నెలకొందని అన్నారు. మిషన్ భగీరథ ఉద్యోగులపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని కోరుతున్నట్లు తెలిపారు. కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. కనీస వేతనం 25 వేల రూపాయలతో పాటు పెట్రోల్ అలవెన్స్ కనీసం నాలుగు వేల రూపాయలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మిషన్ భగీరథ లైన్ సభ్యులు చింతలపూడి కృష్ణ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# చిన్నారి నిహాన్యాను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్





**వైరా.సూర్యమేజర్ న్యూస్:** వైరా పట్టణానికి చెందిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఛానల్ నియోజకవర్గ రిపోర్టర్ అక్కిశెట్టి రవితేజ,ప్రియాంక, దంపతుల కుమార్తె అక్కి శెట్టి నిహాన్య మొదటి పుట్టినరోజు వేడుకలను కమ్మవారి కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హాజరయ్యి చిన్నారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ , కట్ల రంగారావు, శీలం వెంకట నర్సిరెడ్డి ,కట్ల సంతోష్ దార్ణ రాజశేఖర్ మల్లు రామకృష్ణ మున్సిపల్ కమిషనర్ వేణు ఎస్సై భాగ్యరాజు, లైన్స్ క్లబ్ ప్రతినిధులు, కాపా మురళీకృష్ణ,ఉండ్రు శ్యాంబాబు,లగడపాటి ప్రభాకర్, చింతలపూడి వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కట్ల కృష్ణార్జున మున్సిపల్ వైస్, ముల్లపాటి సీతారాములు జిల్లా కోఆప్షన్ మెంబర్ లాల్ మొహమ్మద్. సయ్యద్ అతావుల్లా షేక్. జానిమియ.పమ్మి అశోక్, మిట్టపల్లి నాగి, చింత నిప్పు రాంబాబు ,ధార్నా రాశేఖర్,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎం) పోరాటంతో కదిలిన యంత్రాంగం

### వారం రోజుల్లో గురుకుల పాఠశాల సమస్యలు పరిష్కరిస్తాం

### వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హామీ



**వైరా.సూర్యమేజర్ న్యూస్:** వైరా మండలం రెబ్బవరం గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని, 750 మంది విద్యార్థినీలు ఉన్న గురుకుల పాఠశాలకు సొంత భవనాలు, మరుగుదొడ్లు, కనీస సౌకర్యాలు లేక పేద విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను, స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, వివిధ శాఖల అధికారుల దృష్టికి సిపిఐ(ఎం) నేత భూక్యా వీరభద్రం తీసుకురావడంతో సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం దృష్టి సారించారు. గత ఆదివారం సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం, పార్టీ మండల కార్యదర్శి తోట నాగేశ్వరావు, మండల కార్యదర్శివర్గ సభ్యులు తూము సుధాకర్, ఎస్ఎఫ్ఐ వైరా డివిజన్ కార్యదర్శి కోట ప్రేమ్ లతో కలిసి గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా 750 మంది విద్యార్థినీలకు సరిపడా స్నానపు గదులు, మరుగుదొడ్ల సదుపాయం లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, పురుగుల బియ్యం అన్నం పెడుతున్నారని, ఆర్.ఓ.ఆర్ వాటర్ ప్లాంట్ చెడిపోయి 6 నెలలు అవుతున్న ఇప్పటివరకు మరమ్మతులు చెపట్టలేదని, వీధి లైట్లు లేక రాత్రిపూట పురుగులు, పాములు వస్తున్నాయని విద్యార్థినీలు సిపిఎం బృందంతో తమ ఆవేదన వ్యక్తం చేయడంతో సిపిఎం నేత భూక్యా వీరభద్రం సంబంధిత వివిధ శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను వేంటనే పరిష్కారించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తల్లిదండ్రులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. మొబైల్ టాయిలెట్ ఏర్పాటు చేయాలని, వాటర్ ప్లాంట్ బాగు చేసి పరిశుభ్రమైన మంచినీరు అందించాలని, అధికారులను, సన్న బియ్యం సరఫరా చేయాలని స్థానిక తాహాశీల్దార్ ను, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, మెడికల్ క్యాంపు ఎర్పాటు చేయాలని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మాలతిని కోరారు.సోమవారం ఎస్ఎఫ్ఐ వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. సోమవారం రాత్రి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సిపిఎం నేత భూక్యా వీరభద్రంతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఒకటే భవనంలో రెండు గురుకుల పాఠశాలలు నిర్వహించటం, 750 మంది విద్యార్థులకు ఐదు టాయిలెట్స్, బాత్ రూమ్స్ ఉండటం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, డార్మటరీలు, డైనింగ్ హాల్, మంచినీటి సమస్య ఇబ్బందిగా ఉంటుంది తెలిపారు. ప్రభుత్వం ద్వారా మరో భవనాన్ని కేటాయించాలని, విద్యార్థుల అవస్థలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వారం రోజుల్లో మరో భవనానికి విద్యార్థినీలను మార్చి మౌలిక వసతులు కల్పిస్తామని, ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా సిఐ నునావత్ సాగర్, ఎస్ఐ ప్రసాద్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా రాజశేఖర్, శీలం వెంకట నర్సిరెడ్డి, కట్ల రంగారావు, సిపిఎం వైరా మండల కార్యదర్శివర్గ సభ్యులు బాజోజు రమణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాబా వారికి పల్లకి సేవ



**వైరా.సూర్యరూరల్ న్యూస్ :** వైరా సాయి నగర్ లో ఉన్న సాయి మందిరంలో కొనసాగుతున్న గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా ఆరో రోజున ఆరోగ్యం దీర్ఘవ్యాధులు నివారణ కోసం మంగళ వారం బాబా వారికి కొబ్బరి నీళ్లతో అభిషేకం నిర్వహించారు. అనంతరం పురవీధుల్లో బాబా వారికి పల్లకి సేవ నిర్వహించారు. పల్లకి సేవ కార్యక్రమంలో ఐదో వార్డ్ కౌన్సిలర్ మాదినేనిసునీత రంగా వాసవి రంగా ఝాన్సీ రాయల లలిత గుంటి పద్మ గుంటి రవి నాగు బండిరామారావు గజ్జల కృష్ణమూర్తి పాల్గొన్నారు. బుధవారం ఆషాడశుద్ధ తొలి ఏకాదశి రోజున వ్యాపారాల్లో రుణ బాధలు నివారణ నష్ట ద్రవ్య నివారణ కోసం బాబా వారికి పండ్లరసాలతో అభిషేకం ఉదయం ఎనిమిది గంటలకు తులసిదళ అర్చన గోపూజ సకల దేవతల అర్చన ఉంటాయని ఆచార్యులుశ్రీ తాటి కొండల ఆదిత్య అనంతరామ తెలిపారు. మందిరకార్యక్రమాల్లో మందిరకమిటీ చైర్మన్ పొడపాటినాగేశ్వరరావు కోశాధికారి లగడపాటి బోసు నల్లమోతు వెంకటేశ్వర్లు చిట్యాల పుల్లయ్య పాల్గొన్నారు.

# చిన్నారులను చేర్చే బాధ్యత అంగన్వాడీ టీచర్లదే

### లంకపల్లిలో అమ్మ మాట అంగన్వాడీ బాట



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో మంగళవారం లంకపల్లి సర్కిల్ పరిధిలో నిర్వహించారు. పెనుబల్లి మండలం లంకపల్లి లో లంకపల్లి సర్కిల్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు శిక్షణనిచ్చారు. నూతనంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు అందించే అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రెండున్నర సంవత్సరాల నిండిన ప్రతి చిన్నారిని అంగన్వాడికి పంపించేలా... చిన్నారులను తీసుకువచ్చే బాధ్యత అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తీసుకోవాలని సూపర్వైజర్ సుజాత అన్నారు. ఈ సందర్భంగా లంకపల్లి గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లంకపల్లి సర్కిల్ పరిధిలోని అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# "అమ్మమాట"అంగన్వాడి బాట"




**వైరా.సూర్యమేజర్ న్యూస్ :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని మధిర ప్రాజెక్టు సెక్టార్ 1,8 అంగన్వాడి సెంటర్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ ఏ సి డి పి ఓ ధనమ్మ, మున్సిపాలిటీ చైర్మన్ జైపాల్, సెక్టార్ సూపర్ వైజర్ మాలతి ఆధ్వర్యంలో చిన్నారులకు అమ్మ మాట – అంగన్ వాడి బాట అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ సి డి పి ఓ ధనమ్మ మాట్లాడుతూ అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ఈనెల 16వ తేదీ వరకు అంగన్వాడి సెంటర్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వైరా అంగన్వాడీ టీచర్స్ పి అనిత, అన్నపూర్ణ, రాధా, సుజాత, మనీ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లూరులో ఉచిత వైద్య శిభిరం







**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దెందుకురు వైద్యులు డా. పృథ్వీ రాజ్ నాయక్ మరియు రైట్ పాత్ హ్యూమానిటీ సెంటర్ ట్రస్ట్ సమూయుక్తం గా ఇల్లూరు బీసీ ముస్లిం కాలనీలోని అంగన్వాడీ సెంటర్ లో మంగళవారం సీజనల్ వ్యాదుల నివారణ పై ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంత ప్రజలుకు చిరు వ్యాదులకు చికిత్స చేసినారు. దీర్ఘ కాళికా వ్యాదులున్నా వారికీ ఖమ్మం ప్రభుత్వం వైద్య శాలకు రిఫర్ చేసిశారు. ఈ కార్యక్రమం లో రైట్ పాత్ హ్యూమానిటీ సెంటర్ ట్రస్ట్ బాధ్యులు వైద్య బృందం, అంగనవాడిలు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ జీవోను రైతుల రుణమాఫీకి ప్రయోజనకరంగా సవరించాలి..

*తెలంగాణ రైతులందరికీ రుణమాఫీ వర్తింప చేయాలి.. తెలంగాణ రైతు సంఘం..*

*రుణమాఫీ జివో నెంబర్ ను 567 సవరించాలి..*



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూలై 16)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.567...తేది. 15%-7-%2024 ప్రకారం రైతుల రుణమాఫీకి రూపొందించిన నిబంధనలలో గల అంశాలను సవరించి 2లక్షల వరకు రుణం పొందిన రైతులకు లబ్ధికలుగునట్లు సవరించాల్సిందిగా తెలంగాణ రైతు సంఘం ప్రభుత్వాన్ని కోరుతున్నది. ప్రభుత్వ జీవో ప్రకారం రేషన్‌కార్డు ఆధారితంగా ఉన్నవారందరినీ ఒకేకుటుంబంగా పరిగణించి, కుటుంబంలో ఒక వ్యక్తికే రుణమాఫీ వర్తింపజేయడం వలన కుటుంబంతో విడిపడినవారికి రుణమాఫీ వర్తించదు. ఆదార్‌కార్డు,పాస్‌బుక్ డేటా,పిడిఎస్(రేషన్‌కార్డు డేటా) ఒకటిగా ఉన్న వారికే వర్తింపచేశారు.ఆదార్‌కార్డు లేని వారు, పాస్‌బుక్,రేషన్ కార్డు లేని కుటుంబాలు లక్షల్లో ఉన్నాయి.పాసు పుస్తకాల కొరకు ధరణిలో 12 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్లు ప్రభుత్వ ప్రజాపాలన సర్వేలో తేలింది.అలాగే రేషన్‌కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారు కూడా లక్షల సంఖ్యలో ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వ జీవో ప్రకారం ఆదార్‌కార్డు,పాస్‌బుక్,రేషన్‌కార్డు ఉన్న వారికే వర్తింపజేశారు.వ్యవసాయం కొరకు రుణం తీసుకున్న సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్ (స్వయం సహాయక బృందాలు) జాయింట్ లయబిలిటీ గ్రూప్,రైతు మిత్ర గ్రూప్,కౌలుదారులకు ఇచ్చిన లోన్ ఎలిజిబిలిటీ కార్డు ఉన్న వారికి రుణ మాఫీ వర్తించదని ప్రకటించారు. వాస్తవానికి ఈ నాలుగు గ్రూపుల్లోని వారు అత్యంత పేదలే కాక దళిత,గిరిజన,వెనుకబడిన వర్గాల్లో ఉండి వచ్చిన వారే ఎక్కువ.రీ%-%షెడ్యూల్డ్ చేసిన రుణాలకు కూడా రుణమాఫీ వర్తించదని నిబంధన చెబుతున్నది.గతంలో కరువులు,వరదల వల్ల నష్టపోయిన రైతులకు బ్యాంకులు రుణాలు3,5 సంవత్సరాల వాయిదాలపై.


## సింగరేణి మండల పరిధిలోని విశ్వనాథపల్లిలో వైద్య ఆరోగ్య శిబిరం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూలై 16)మండల ప రిది లో ని విశ్వనాధ వల్లి గ్రామ పల్లె ద వా ఖా న లో మంగళవారం విద్యార్థి శిబిరం నిర్వహించారు. గ్రామంలో చాలామంది జ్వరంతో బాధపడుతున్నారని సమాచారం తెలుసుకున్న మండల వైద్య సిబ్బంది గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.రోగులను పరిశీలించి అవసరమైన వారికి ఉచిత విద్య సేవలతో పాటు,ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మెడికల్ ఆఫీసర్ డి సురేష్ సిహెచ్ ఓ భద్రయ్య విశ్వనాథపల్లి ఎమ్మెల్ హెచ్ పి మహేశ్వరి ఏఎన్ఎం అంజలి కృష్ణవేణి ఆశా వర్కర్ నాగలక్ష్మి సంధ్యారాణి పద్మ నాగలక్ష్మి నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడే తొలి ఏకాదశి విశిష్టత

## ఆనందంతో పాటు ఆరోగ్యం



**వైరా.సూర్యమేజర్ న్యూస్:** హిందువుల తొలి పండుగ తొలి ఏకాదశి. ఈ పర్వదినంతోనే మన పండగలు మొదలవుతాయి. వరసగా వినాయక చవితిదసరా దీపావళిసంక్రాంతి పండగలు వస్తాయి. హైందవ సంస్కృతిలో తొలి ఏకాదశికి విశేష స్థానముంది. దీన్ని శయనైకాదశి అని'హరి వాసరంపేలాల పండగఅని కూడా పిలుస్తారు. తొలి ఏకాదశి సందర్భంగాఈ పండగ విశిష్టత పూజా విధానం గురించి తెలుసుకుందాం ఒక ఏడాదిలో 24 ఏకాదశుల్లో వస్తాయి. వీటిలో ఆషాఢ శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశిగాగా పిలుస్తారు. పురాణాల ప్రకారం శ్రీమహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్పంపై నాలుగు నెలల పాటు శయనిస్తాడు. అక్టోబర్ లేదా నవంబర్ నెలల్లో వచ్చే ప్రబోధినీ ఏకాదశి ఆయన తిరిగి మేల్కొంటాడు. ఈ నాలుగు నెలల్ని చాతుర్మాసాలుగా వ్యవహరిస్తారు. తొలి ఏకాదశి నుంచి 4 నెలల పాటు చాతుర్మాసదీక్షను ఆచరిస్తారు. ఈ నాలుగు నెలలు స్వామివారు పాతాళ లోకంలో బలి చక్రవర్తి వద్ద ఉండి కార్తీక పౌర్ణమి నాడు తిరిగి వస్తాడని పురాణగాథ ఒకటి ప్రాచుర్యంలో ఉంది. ఉత్తరాయణంలో కంటే దక్షిణాయనంలో పర్వదినాలు ఎక్కువగా వస్తాయి. వాతావరణంలో మార్పులు అధికంగా సంభవించే కాలం కూడా ఇదే. కాబట్టి ఈ కాలంలో ఆరోగ్య పరిరక్షణా నియమాలు ఆచరించాలి. అందువల్ల ఈ కాలంలో పెద్దలు వ్రతాలుపూజలు ఆచరించాలని నిర్దేశించారు. అంటే తొలి ఏకాదశి ఉపవాస దీక్ష ఆరోగ్య పరంగానూ మనకు మేలు చేస్తుందన్నమాట. కృతయుగంలో మురాసురుడనే రాక్షసుడు బ్రహ్మ వరంతో దేవతలనురుషులను హింసించాడని మరో కథ ప్రాచుర్యంలో ఉంది. ఆ రాక్షసుడితో శ్రీమహావిష్ణువు వెయ్యేళ్లు పోరాడి, అలసిపోయి ఓ గుహలో విశ్రాంతి తీసుకుంటుండగా శ్రీహరి శరీరం నుంచి ఓ కన్య ఆవిర్భవించిఆ రాక్షసుణ్ని అంతం చేసిందట. ఇందుకు సంతోషించిన శ్రీమహావిష్ణువు ఆ కన్యను వరం కోరుకోమనగా తాను విష్ణుప్రియగా లోకం చేత పూజలు అందుకోవాలని కోరుకుందట. నాటి నుంచి ఆమె ఏకాదశి తిథిగా వ్యవహారంలోకి వచ్చింది. అప్పటి నుంచి సాధువులు, భక్తులు ఏకాదశివ్రతం ఆచరించి విష్ణుసాయుజ్యం పొందినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. అంబరీషుడు,మాంధాతతదితర పురాణ పురుషులు ఏకాదశి వ్రతాన్ని ఆచరించినట్లు రుషులు చెబుతారు. ఏకాదశి పర్వదినాన ఏం చేయాలి ఏకాదశి రోజున ఉపవాసం ఉండాలి. ఆ రోజు రాత్రంతా జాగరణ చేయాలి. ఈ సమయంలో విష్ణుసహస్రనామ పారాయణ, విష్ణుమూర్తికి సంబంధించిన భాగవతాన్ని చదువుకోవడం లాంటివి చేయాలి. మరుసటి రోజైన ద్వాదశి నాడు సమీపంలోని దేవాలయానికి వెళ్లి ఉపవాస దీక్షను విరమించాలి. తొలి ఏకాదశి రోజున ఆవులను పూజిస్తే విశేష ఫలితాలు కలుగుతాయని చెబుతారు. తొలి ఏకాదశి నాడు పేలాల పిండిని తప్పక తినాలని పెద్దలు చెబుతారు. పేలాలు పితృదేవతలకు ఎంతో ఇష్టమైనవి. అంతేకాకుండా మనకు జన్మనిచ్చిన పూర్వీకులను పండగ రోజున గుర్తు చేసుకోవడం మన బాధ్యత వాతావరణ పరిస్థితుల్లో మార్పు వచ్చే కాలం కాబట్టి మన శరీరం ఆరోగ్యపరంగా అనేక మార్పులకు లోనవుతుంది. గ్రీష్మ రుతువు ముగిసిన తర్వాత వర్ష రుతువు ప్రారంభమయ్యే కాలంలో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోతాయి. ఈ సమయంలో శరీరానికి పేలాల పిండి వేడిని కలగజేస్తుంది. అందువల్ల ఈ రోజున ఆలయాల్లో, ఇళ్లలో పేలాల పిండిని ప్రసాదంగా పంచడం ఆనవాయితీగా వస్తోంది.

# బిజెపి లక్ష్యం భారత రాజ్యాంగాన్ని మార్చటం




**బిజెపిని ఓడించడమే సిపిఎం ప్రధాన లక్ష్యం**

**రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఆశించిన స్థాయిలో లేదు**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:** ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికలలో బిజెపి అత్యధిక ఎంపీ స్థానాలు గెలిస్తే భారత రాజ్యాంగాన్ని మార్చటమే లక్ష్యంగా పెట్టుకుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. మధిర మండల పరిధిలోని దెందుకూరు శ్రీరస్తు ఫంక్షన్ హాలు నందు మంగళవారం జరిగిన సిపిఎం జిల్లాస్థాయి ప్లీనం సమావేశానికి ముఖ్యఅతిథిగా తమ్మినేని వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని ఓడించడమే సిపిఎం ప్రధాన లక్ష్యం అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా సాంస్కృతిక, సామాజిక రంగంలో కూడా క్షేత్రస్థాయిలో పోరాటాలు నిర్వహించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన ఆశించిన స్థాయిలో లేదన్నారు. పార్లమెంటు ఎన్నికలలో గతం కంటే కాంగ్రెస్ బలం పెరిగిందన్నారు. బిజెపి 370 ఎంపీ స్థానాలు లక్ష్యంతో బరిలోకి దిగిందని కానీ ఓడిపోయిందన్నారు. ఒకరకంగా బిజెపి పై ఇండియా కూటమి విజయం సాధించిందన్నారు. కేంద్రంలో బిజెపి బలం తగ్గినా పరిపాలనలో ఏమాత్రం తేడా ఉండదు అన్నారు. బిజెపి లౌకిక తత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని విమర్శించారు. తెలంగాణలో ఓ మార్పు వచ్చిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్, బిజెపిల మధ్య ఘర్షణ గా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ బలం భారీగా తగ్గిపోయిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో బిజెపి మతోన్మాద ప్రమాదం పొంచి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని పెరగకుండా చేయటమే సిపిఎం రాష్ట్ర కమిటీ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మతతత్వాన్ని రెచ్చగొట్టడం బిజెపికి తేలికగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిస్టుల బలం పెరగవలసి ఉందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిలో గల ప్రాంతీయ పార్టీలు ఓడిపోగా ఇండియా కూటమిలో గల ప్రాంతీయ పార్టీల బలం పెరిగిందన్నారు. గతంలో బిజెపి ఉత్తర భారతదేశంలో బలంగా ఉండేదని కానీ ఇటీవల జరిగిన ఎన్నికలలో బాగా బలహీన పడిందని కానీ దక్షిణాది రాష్ట్రాలలో బలం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల రెండు లక్షల రుణమాఫీలో కాంగ్రెస్ ప్రభుత్వం కొర్రీలు పెడుతుందని విమర్శించారు. ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. రెండు లక్షల కంటే ఎక్కువ రుణం ఉన్న రైతులు ముందుగా ఎక్కువగా ఉన్న రుణాన్ని చెల్లించిన తర్వాత ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని చెప్పటం రైతులను మోసం చేయడమే అన్నారు. రుణమాఫీలో కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నష్టం కలిగిస్తుందని విమర్శించారు.అన్ని అన్ని వర్గాల ప్రజల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తే మాత్రం సిపిఎం వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో పోరాటాలు ఉధృతం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అందుకు అనుగుణంగా సిపిఎం శ్రేణులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజలను అంటిపెట్టుకొని పోరాటాల నిర్వహించాలన్నారు. బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద రాజకీయాలు ప్రజలకు నష్టదాయకమన్నారు. రాష్ట్రంలో ప్రజాతంత్ర సంఘటనను నిర్మించవలసిన అవసరం ఉందన్నారు. ముందుగా వామపక్షాల ప్రజా సంఘాల ఐక్యవేదిక నిర్మించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ బలం తగ్గటంతో బిజెపి బలం పెరిగిందన్నారు. ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎంతో ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్, అక్టోబర్ నెలలో జరిగే అవకాశం ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా రాజకీయ విశ్వాసం కలిగిన సిపిఎం అభ్యర్థులను పోటీలోకి దింపాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు, మాచర్ల భారతి, బొంతు రాంబాబు, యనమదల విక్రమ్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా ఫ్రాక్షన్ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, పూర్తి కాలం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో వర్షపునీరు కథనానికి స్పందించిన ఎంపీడీవో

సూర్య ఎఫెక్ట్



వర్షపునీరు తొలిగించిన అంగన్వాడీ కేంద్రం




నీటిని తొలగిస్తున్న సిబ్బంది

**కల్లూరు, సూర్య మేజర్ న్యూస్(జులై16):** మండల పరిధి పోచవరం గ్రామంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు సరైన డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక వర్షపునీరు అంగన్వాడీ కేంద్రంలోకి,ఇళ్లలోకి నీరు చేరడంతో అంగన్వాడీ పిల్లలు, స్థానికి ప్రజలు పడుతున్న అవస్థలను సూర్య దినపత్రికలో "అంగన్వాడీ కేంద్రంలోకి వర్షపునీరు" అనే కథనం ప్రచురించగా, ఆ కథనానికి స్పందించిన కల్లూరు ఎంపీడీవో దాసరి చంద్రశేఖర్ మంగళవారం పోచారం గ్రామాన్ని సందర్శించి, పోచవరం ఎస్సీ కాలనీ లో డ్రైనేజి వ్యవస్థను పరిశీలించి అంగన్వాడీ కేంద్రంలో నిలిచిన నీరును, స్థానిక సిబ్బందిచే కాలువ తవ్వించి ఆ నీరుని బయటికి పంపించడం జరిగింది. సూర్య కథనానికి స్పందించి అంగన్వాడీ కేంద్రంలో నిలిచిన నీరు తొలిగించే విధంగా చర్యలు తీసుకున్న ఎంపీడీఓ చంద్రశేఖర్ కు,కథనాన్ని ప్రచురించిన సూర్య దినపత్రికకు పోచారం ఎస్సి కాలనీ ప్రజలు,అంగన్వాడీ టీచర్, ఆయా పిల్లల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సొసైటీ చైర్మన్ నిర్వాకం

- ఫోర్జరీ సంతకంతో అకౌంట్ ఓపెన్
- ఎల్ఐసి డబ్బులు స్వాహా
- సహకరించిన బ్యాంక్ సిబ్బంది
- రెండుసార్లు చీటింగ్ చేశాడంటూ ఫిర్యాదు
- రెండు నెలలు గడుస్తున్న పట్టించుకోని పోలీసులు
- న్యాయం చేయాలంటున్న బాధితురాలు



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:** ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కుర్నవల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ చైర్మన్ తమ సంతకాన్ని ఫోర్జరీ చేసి తనకున్న పలుకుబడితో అకౌంట్ ఓపెన్ చేయడమే కాకుండా,తమ ఎల్ఐసి కి సంబంధించిన డబ్బులు కూడా డ్రా చేసుకుని తమను మోసగించాడని బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.స్థానిక పోలీస్ స్టేషన్ లో బాధితులు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం మండల పరిధిలోని రామానుజవరం గ్రామానికి చెందిన గృహిణి అమెరికాలో ఉన్న సమయంలో తనకు తెలియకుండానే, కుర్నవల్లి గ్రామానికి చెందిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ తల్లాడ లోనీ డిసిసిబి బ్యాంకులో తన సంతకంతో పాటు తన తల్లి సంతకాన్ని కూడా ఫోర్జరీ చేసి అకౌంట్ ను సృష్టించడమే కాకుండా తమకు సంబంధించిన ఎల్ఐసి క్లైమ్ నగదును కాజేసాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అకౌంట్ సంబంధించి లావాదేవీలు ముగిసిన తర్వాత అకౌంట్ ని కూడా క్లోజ్ చేసాడని తెలిపారు.అంతేకాకుండా ఆయనకున్న రాజకీయ పలుకుబడితో కుర్నవల్లి రెవిన్యూ పరిధిలో తనకున్న వ్యవసాయ భూమిని కూడా కాజేయాలని,రికార్డును సైతం తారుమారు చేయటానికి ప్రయత్నిస్తున్నాడని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు జరిగిన మోసానికి గ్రహించిన వెంటనే స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేశానని దీంతో పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకుందామని ఒప్పందం చేసుకుని మరల మోసగించాడని ఆమె ఫిర్యాదులో తెలిపారు.తమను నమ్మించి మోసం చేసిన సొసైటీ చైర్మన్ పై కేసు నమోదు చేయాలని బాధితురాలు స్థానిక స్టేషన్లో గత శనివారం ఫిర్యాదు చేశారు.

### ఆయనపై పోలీసులకి ఎందుకు అంత ప్రేమ

ప్రస్తుత ఎమ్మెల్యేను ఓడించడానికి తన సాయి శక్తుల ప్రయత్నం చేసిన వ్యక్తిపై బాధితురాలు తన సంతకాన్ని ఫోర్జరీ చేశారని ఆధారాలతో సహా రెండు పర్యాయాలు ఫిర్యాదు చేసిన పోలీసులు



కేసు నమోదు చేయకపోవడము వెనుక ఉన్న మతలబు ఏమిటో అర్థం కాక కాంగ్రెస్ శ్రేణులు తలలు పట్టుకుంటున్నారు. నియోజవర్గంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఓటమిపాలైన కొంతమంది అధికారులు ఆయన మాటకే విలువ ఇస్తున్నారని ప్రచారం జోరుగా సాగుతుంది. బాధితురాలు గతంలోనే ఫిర్యాదు చేసిన ఈ విషయాన్ని పోలీసులు గోప్యంగా ఉంచడానికి గల కారణాలు చైర్మన్ మీద ప్రేమ లేక మరి ఏదైనా మతలబు ఉన్నదా.. అర్థం కావట్లేదని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

అనునిత్యం వెలువడే
నేటి దినపత్రిక సూర్య పత్రికలో
వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేయుటకు ఈ క్రింది మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

1, సత్తుపల్లి అర్బన్, 2, సత్తుపల్లి రూరల్, 3, వేంసూర్

ఆశక్తి కలిగినవారు ఈ నెంబర్లను సంప్రదించండి.

9182039525::9010784755.

## ఆగస్ట్ 15 నాటికి సాగు నీరు విడుదల చేస్తాం



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ :** సీతారామ ఏన్కూరు లింక్ కెనాల్ పనులు త్వరగా పూర్తి చేసి, ఆగస్టు 15 నాటికి నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్, సీతారామ ప్రాజెక్టు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా మంగళవారం ఏన్కూరు నుండి తిమ్మారావుపేట వరకు ఎన్ ఎస్ పి ప్రధాన కాలువను అధికారులు పరిశీలించారు. తూములు షట్టర్లను పరిశీలించి అవసరమైన వాటిని అత్యవసర మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించారు. సిరిపురం, నూకలంపాడు, శ్రీరామగిరి, బురదరాగాపురం, ఆరికాయలపాడు, పీకే బంజార మేజర్లను పరిశీలించారు. ఎన్ ఎస్ పి కాలువను పరిశీలించిన వారిలో సీఈ విద్యాసాగర్, సీతారామ ప్రాజెక్టు ఎస్ ఇ శ్రీనివాసరెడ్డి, ఈ ఈ అనన్య, తుమ్మల ముఖ్య అనుచరుడు గుత్తా వెంకటేశ్వరరావు, నాయకులు మేడ ధర్మారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## కష్ట పడితే పదవులు వాటంతటవే వస్తాయి

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

### రాయలకు ఘనంగా సన్మానం





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** కష్ట పడితే పదవులు వాటంతట అవే వస్తాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు పదవీ బాధ్యతలు స్వీకరించి తొలిసారి జిల్లాకు విచ్చేసిన సందర్భంగా మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో డిసిసి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ...పార్టీ కోసం కష్ట పడే వారిని అధిష్టానం ఎప్పుడు గుర్తు పెట్టుకుంటుందని తెలిపారు.పాలేరు నియోజకవర్గంలో రాయల నాగేశ్వర్ రావు పార్టీ ని చెక్కు చెదరకుండా కాపాడుకుంటూ వచ్చారని, కార్యకర్తలకు అండగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యలపై తనదైన రీతిలో అప్పటి పాలక పక్షంపై పోరాటం చేశారని గుర్తు చేశారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ పార్టీ కట్టుబాటులను గౌరవిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని తెలియజేశారు. రాయల భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ...కష్ట పడే మనస్తత్వం ఉన్న వ్యక్తి రాయల నాగేశ్వర్ రావు అని అలాంటి వ్యక్తిని గుర్తించి కాంగ్రెస్ అధిష్టానం ప్రభుత్వంలో పదవి ఇవ్వడం శుభపరిణామం అని అన్నారు. మున్ముందు మరెన్నో పదవులు అలంకరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి పదవీ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాలను ఏకీభవిస్తూ, తనకు అప్పగించిన పదవిలో నిబద్ధతతో నడుచుకుంటూ అందరి మన్ననలను పొందుతానని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజి ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ అద్యక్షులు ఎం.డి జావేద్,నాగండ్ల దీపక్ చౌదరి,పి సి సి సభ్యులు వడ్డే నారాయణ, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా, ఐ.ఎన్.టి.యు. సి, కిసాన్, సేవాదళ్,ఎస్సిమైనారిటీ సెల్ అద్యక్షులు దొబ్బల సౌజన్య, కొత్తా సీతారాములు, మొక్కా శేఖర్ గౌడ్, ఎస్ డి.గౌస్, బొడ్డు బొందయ్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, రాష్ట్ర కిసాన్, ఓ .బి.సి.సెల్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, వడ్డేబోయిన నరసింహరావు, కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్, నగర బాణాల లక్ష్మణ్, మందపల్లి నాగమణి, ఉన్నం రాజశేఖర్ వివిధ మండలాల అద్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత నక్సలిజానికి దూరంగా ఉండాలి ఇల్లందు డిఎస్పి చంద్రభాను



గుండాల, సూర్య(మేజర్‌న్యూస్)- యువత నక్సలిజానికి దూరంగా ఉండాలని ఇల్లందు డిఎస్పి చంద్రభాను సూచించారు. మంగళవారం సాయనపల్లి పంచాయతీ పరిధిలోని ఎలగలగడ్డ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ యువత విద్య వైపు తమ దృష్టిని మరల్చాలని, చెడు మార్గం వైపు పయనించొద్దని తెలియజేశారు. గ్రామాలలో కొత్త వ్యక్తులు ఎవరు కనపడ్డా పోలీస్ వారికి తెలియజేయాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు, మద్యపానం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా గంజాయి సేవించిన, రవాణా చేసిన, కలిగియున్న, అమ్మిన చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా ఈమధ్య కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని తమ బ్యాంక్ అకౌంట్ వివరాలు ఎవరికీ తెలియపరచవద్దని, అనవసరపు లింక్స్ మీద క్లిక్ చేయవద్దని, ఓటీపీ నెంబర్లు అపరిచితులకు తెలియజేయవద్దని, ఫేక్ ప్రొఫైల్స్ పెట్టి మనీ అడిగే వాళ్లకి డబ్బులు పంపవద్దని, కస్టమర్ కేర్ నెంబర్ ల గురించి గూగుల్ లో వెతకవద్దని, మీ పేరు పై లాటరీ వచ్చిందని అపరిచిత కాల్స్ కి రెస్పాండ్ కావద్దని, ఇన్వెస్ట్మెంట్ మోసాలు కూడా జరుగుతున్నాయని జాగ్రత్తగా ఉండాలని, మీ కార్డు మీద గిఫ్ట్ వచ్చింది మీ ఫోన్ నెంబర్ మీద గిఫ్ట్ వచ్చిందని చెప్పే మోసాలు నమ్మవద్దని తెలియజేశారు. అదేవిధంగా టూవీలర్ నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, వాహనాలకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని, లైసెన్స్ కలిగి ఉండాలని తెలియజేశారు, మద్యపానం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, మద్యపానం సేవించి వాహనాలు నడిపినచొ కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. జులై ఫస్ట్ నుంచి అమల్లోకి వచ్చిన చట్టాల గురించి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల సీఐ రవీందర్, ఎస్సై రాజమౌళి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యావేత్త కరస్పాండెంట్ కొల్లు సుదర్శన్ మృతి



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందులోని పూర్వ శాంతినికేతన్ పాఠశాల కరస్పాండెంట్ కొల్లు సుదర్శన్ రావు( 62) అనారోగ్యరీత్యా మంగళవారం హైదరాబాదులోని కిమ్సనస్ షైన్ బేగంపేట ఆసుపత్రిలో మృతి చెందారు. గతంలో ఇల్లందులో సుమారు 600 మంది విద్యార్థులతో శాంతినికేతన్ స్కూల్‌ను స్థాపించి ఉన్నతవిద్యా ప్రమాణాలలోను సోషల్ యాక్టివిటీస్‌లోను క్రమశిక్షణతో విద్యార్థినీ విద్యార్థులను తీర్చి దిద్దిన సుదర్శన్ రావు మంచి పేరును పొందారు. అనేకమంది పేద విద్యార్థులకు పరీక్ష ఫీజులను తనే కడుతూ ఉచితంగా విద్యాబోధనను గావించిన సుదర్శన్ గత కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. ఇటీవల తను మెరుగైన ఆరోగ్య పరిస్థితిలో ఉండగా గుండె నొప్పితో మృతి చెందాడని కుమారుడు అఖిల్ తెలిపారు. కొల్లు సుదర్శన్ మృతి బాధాకరమని పలువురు పాఠశాలల కరస్పాండెంట్లు ఆవేదన వ్యక్తం చేశారు. సుదర్శన్ మృత్యువాత తెలుసుకున్న పలువురు విద్యావేత్తలు వివిధ పార్టీల నాయకులు ఆవేదనను వ్యక్తం చేస్తూ కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు.

# రైతులను ఫారెస్ట్ అధికారులు ఇబ్బంది పెడుతున్నారు

**- ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఫిర్యాదు.**





ఇల్లందు టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని విరాపురం గ్రామంలో రైతులను ఫారెస్ట్ అధికారులు ఇబ్బంది పెడుతున్నారని మంగళవారం ఇల్లందు మండల వైస్ ఎంపీపీ మండల రాము, ఎంపీటీసీ పూనం సురేందర్, రైతులు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు పిర్యాదు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య ఫారెస్ట్ అధికారులుతో మాట్లాడి సమస్య ను పరిష్కారం చేస్తాను అని రైతులకు హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఇల్లందు వైస్ ఎంపీపీ మండల రాము, ఎంపీటీసీలు పూనెం సురేందర్, బానోత్ రోజా, సనప సోమేశ్, మండలం నాయకులు కాకటి భార్గవ్, బానోత్ రాంబాబు,బండి ఆనంద్,సప్పిడి ప్రవీణ్,కాకటి రమేష్,బాబాఖాన్, ప్రజలు పాల్గొన్నారు.ం

# నిబద్ధతగల నేత లక్క రాజేశ్వరరావు కు సిపిఎం నివాళులు



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- సిపిఎం పార్టీ పూర్వ డివిజన్ కమిటీ సభ్యులు ఇల్లందు మున్సిపల్ 13వ నంబర్ బస్తీకి చెందిన లక్క రాజేశ్వరరావు మృత్యు వార్త తెలుసుకొన్న సీపీఎం పార్టీ మండల నాయకత్వం, సీపీఎం సీనియర్ నేత వరంగంటి రాజమొగిలి మంగళవారం ఆయన భౌతిక కాయానికి ఎర్ర జెండా కప్పి, పూల మాలలు వేసి ఘనంగా జోహార్లర్పించారు. అనంతరం సీపీఎం పార్టీ ఏరియా ఇంచార్జి ఆలేటి కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ నిజాయితీగల నిబద్ధతగల సిపిఎం నాయకుడని, సౌమ్యుడిగ లక్క రాజేశ్వరరావు చిన్నతనం నుండి సీపీఎం పార్టీ లో బస్తీ స్థాయి నుండి డివిజన్ స్థాయికి ఎదిగిన నేత అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలను నిర్మించిన ప్రజల మనిషి అని కొనియాడారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, సర్వన్ కుమార్,వాసం రాము, ఆ లేటి సంధ్య, మాదరపు వెంకటేశ్వర్లు, తాళ్లూరి పద్మ, మహమూద్, లక్ష్మణ్ పాసి, ఎన్ శ్రీనివాస్, మీనాక్షి, రాము పాసి, శ్రీను, అంజి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.



# 6 వ వార్డ్ లో అమ్మ మాట- అంగన్వాడి బాట

**అంగన్వాడిలో పిల్లలకు నమోదు చేయండి**

**- వారి భవితకు పునాది వేయండి**

**- అంగన్వాడిలో మొక్కలు నాటి బడిబాట ప్రారంభించిన చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి**



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) - మహిళా అభివృద్ధి - శిశు సంక్షేమ శాఖ తెలంగాణ ఆధ్వర్యంలో జరుగుతున్న అమ్మ మాట- అంగన్వాడి బాట ర్యాలీని మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ప్రారంభించారు. మంగళవారము 6వ వార్డులో జరిగిన అంగన్వాడీల బడిబాట కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు దాటిన పిల్లల్ని అంగన్వాడి ప్రీ ప్రైమరీ స్కూళ్లలో చేర్పించి మానసిక ఒత్తిడి లేని విద్యను అందించాలని కోరారు. పూర్వ పాఠశాల విద్యా కార్యక్రమాలలో భాగంగా రూపొందించిన పాఠ్య ప్రణాళిక అంశాలు, బోధనాఅంశాలు, పిల్లలకు మంచి అలవాట్లు, జ్ఞానంతో కూడిన విద్యాబోధన జరుగుతుందన్నారు. వీటన్నింటిని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకి అందించడంలో ప్రోత్సహించాలని ఆమె తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఆటపాటలతో ఆనందంగా పిల్లలు ఇష్టపూర్వకంగా చదువులు నేర్చుకుంటారని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలతో పాటు అంగన్వాడీ సెంటర్లో రెండున్నర సంవత్సరాల పిల్లలకు యూనిఫామ్, బుక్స్, మంచి పౌష్టికాహారం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రాధిక, నాగమణి, హెల్పర్స్ సరిత, నిర్మల, సుజాత, ఆర్పి శిరీష, చిన్నారులు, వారి తల్లులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సైని సత్కరించిన బీఆర్ఎస్ నేతలు

గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) - గుండాల నూతన ఎస్సై రాజమౌళిని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్ ఆధ్వర్యంలో మంగళవారం గుండాల పోలీస్ స్టేషన్లో శాలువాతో సత్కరించారు. నూతన ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీ నాయకులతో కలిసి ఎస్సై ను కలిశామని తెల్లం భాస్కర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి టి.రాము, ఎస్టీ సెల్ అధ్యక్షులు గొగ్గల లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు నిట్ట రాములు, పార్టీ నాయకులు గడ్డం వీరన్న, గొగ్గల రాంబాబు, తాటి కృష్ణ, గంగాధరి నాగన్న, బొమ్మెర్ల శ్రీను, బొమ్మెర సతీష్, గాందేర్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధులు దరిచేరవు



– ఎర్రగుంట మండల పిహెచ్‌సి వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) ఇంటి పరిసరాల పరిశుభ్రత తోనే ఎలాంటి సీజనల్ వ్యాధులు దరి చేరవని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక గ్రామస్తులకు సూచించారు. మంగళవారం మద్దుకూరు ఉపకేంద్రం పరిధిలోని రామక్కబంజర గ్రామంలో డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు గ్రామంలో ఉన్న 42 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో జ్వరంతో ఉన్న ముగ్గురిని వారిని గుర్తించి వారికి రక్త పరీక్షలు నిర్వహించారు. వారికి కావాల్సిన మందులను అందజేశారు. అనంతరం గ్రామంలో కలియతిరిగి ఇంటి పరిసరాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరు డ్రైడే కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రతివారం మీ ఇండ్లలో ఉన్న పాత నీటిని తొలగించి కొత్త నీటిని నింపుకోవాలన్నారు. ఇలా చేయడం వల్ల దోమల వృద్ధి తగ్గుతుందన్నారు. దీంతో వ్యాధులు కూడా దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ వెంకటేశ్వరరావు, హెచ్ఈఓ కృష్ణయ్య, ఎమ్.ఎల్.హెచ్.పి కుమారి హారిక, ఎమ్.ఎల్.హెచ్.ఓ సీనియర్ సిస్టం తేజావత్ సుశీల, రాందాసు, ఆశాలు వెంకటలక్ష్మి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ఈ నెల 21 న జరిగే ఇఫ్ట్యూ రాష్ట్ర 5వ మహాసభను జయప్రదం చేయండి



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 21న ఇల్లెందులో జరుగు తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటర్ వర్కర్స్ ఫెడరేషన్ ఐఎఫ్టియు రాష్ట్ర 5వ మహాసభను జయప్రదం చేయాలని ఆటో ,మోటర్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి నాగేశ్వరరావు, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్‌లు కార్మికులకు పిలుపు నిచ్చారు. మంగళవారం టేకులపల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 20లక్షలకు పైగా అనేక కేటగిరీలలో వాహనాలు నడుపుతున్న కార్మికులు ఆటో, మోటార్ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని వీరికి నేటి వరకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డును గత ప్రభుత్వాలు ఏర్పాటు చేయలేదని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమబోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌డీయే నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం 2019 మోటారు వెహికల్ యాక్ట్‌ను తెచ్చిందని, ఈ యాక్ట్ వల్ల యాదృచ్ఛికంగా జరిగిన ప్రమాదానికి డ్రైవరే కారణమని పదేళ్ళ వరకు జైలు శిక్ష, రూ. 10 లక్షలు జరిమాన విధించడం, తదితర అనేక దుర్మార్గమైన శిక్షలకు మోడీ ప్రభుత్వం కారణమైందని, వెంటనే 2019 ఎం.వి యాక్ట్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంస్థాగత కార్యక్రమాలను చర్చించి,నూతన నాయకత్వాన్ని ఎన్నుకొని, భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొనుటకు జరుగుతున్న మోటారు రంగ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డి.నూనేశ్వరరావు, రేసు అంజయ్య, జగన్, మల్లేష్, శ్రీకాంత్, రమేష్, మధు, చంటి, సురేందర్, రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధులు దరిచేరవు



ఎర్రగుంట మండల పిహెచ్‌సి వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) ఇంటి పరిసరాల పరిశుభ్రత తోనే ఎలాంటి సీజనల్ వ్యాధులు దరి చేరవని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక గ్రామస్తులకు సూచించారు. మంగళవారం మద్దుకూరు ఉపకేంద్రం పరిధిలోని రామక్కబంజర గ్రామంలో డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు గ్రామంలో ఉన్న 42 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో జ్వరంతో ఉన్న ముగ్గురిని వారిని గుర్తించి వారికి రక్త పరీక్షలు నిర్వహించారు. వారికి కావాల్సిన మందులను అందజేశారు. అనంతరం గ్రామంలో కలియతిరిగి ఇంటి పరిసరాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరు డ్రైడే కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రతివారం మీ ఇండ్లలో ఉన్న పాత నీటిని తొలగించి కొత్త నీటిని నింపుకోవాలన్నారు. ఇలా చేయడం వల్ల దోమల వృద్ధి తగ్గుతుందన్నారు. దీంతో వ్యాధులు కూడా దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ వెంకటేశ్వరరావు, హెచ్ఈఓ కృష్ణయ్య, ఎమ్.ఎల్.హెచ్.పి కుమారి హారిక, ఎమ్.ఎల్.హెచ్.ఓ సీనియర్ సిస్టం తేజావత్ సుశీల, రాందాసు, ఆశాలు వెంకటలక్ష్మి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## వరంగల్ రైతు డిక్లరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ విస్మరిస్తోంది

-వ్యవసాయ రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి

-తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేందర్



జూలూరుపాడు, సూర్య( మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రుణం తీసుకున్న ప్రతి రైతుకు 2లక్షల రుణమాఫీ వర్తింపచేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ డిమాండ్ చేసారు.మండల కేంద్రంలొ రైతు సంఘం మండల అధ్యక్షులు యాసా రోషయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో చంద్ర నరేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అనేక షరతులను విధించి రుణమాఫీ ఎగవేతకు ప్రయత్నిస్తోందన్నారు.ఈ చర్య ను రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ ద్వంద వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని వంచనకు గురి చేసే ఆలోచనలు వెనక్కితీసుకోవాలని సూచించారు.రుణమాఫీకి తెల్ల రేషన్ కార్డు,కేంద్ర ప్రభుత్వ కిసాన్ సమ్మాన్ యోజన నిభందనలు పరిగణన లోకి తీసుకోవడం సరికాదన్నారు.రాష్ట్ర మంత్రులు,ఎమ్మెల్యేలు తీరొక్కరుగా ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో వరంగల్ రైతు డిక్లరేషన్ తో రాష్ట్ర రైతాంగానికి రూ 2 లక్షలు రుణమాఫీ చేస్తామని ప్రకటించారని, నేడు 2018 డిసెంబర్ 12 కు ముందు రుణం తీసుకున్న రైతులకు,రీషెడ్యూల్ చేసిన రుణాలను మాఫీ చేయకపోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. కౌలు రైతులకు ఋణమాఫీ వర్తింప చేయాలని,10 సంవత్సరాలు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయని ప్రభుత్వాలు నేడు రుణమాఫీకి రేషన్ కార్డును తప్పనిసరి చేయడం తీవ్ర తప్పిదంగా పేర్కొన్నారు. తక్షణమే రుణమాఫీని రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి షరతులు విధించకుండా బ్యాంకుల్లో రైతుల వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు,రైతుసంఘం నాయకులు యల్లంకి మధు,తాతా నరసింహారావు, పొన్నెకంటి వెంకటేశ్వర్లు,పత్తిపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21 న జరిగే ఇఫ్ట్యూ రాష్ట్ర 5వ మహాసభను జయప్రదం చేయండి

– ఐఎఫ్‌టియు నాయకులు తోడేటి నాగేశ్వరరావు, డి.ప్రసాద్

టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 21న ఇల్లెందులో జరుగు తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటర్ వర్కర్స్ ఫెడరేషన్ ఐఎఫ్టియు రాష్ట్ర 5వ మహాసభను జయప్రదం చేయాలని ఆటో ,మోటర్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి నాగేశ్వరరావు, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్‌లు కార్మికులకు పిలుపు నిచ్చారు. మంగళవారం టేకులపల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 20లక్షలకు పైగా అనేక కేటగిరీలలో వాహనాలు నడుపుతున్న కార్మికులు ఆటో, మోటార్ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని వీరికి నేటి వరకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డును గత ప్రభుత్వాలు ఏర్పాటు చేయలేదని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమబోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌డీయే నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం 2019 మోటారు వెహికల్ యాక్ట్‌ను తెచ్చిందని, ఈ యాక్ట్ వల్ల యాదృచ్ఛికంగా జరిగిన ప్రమాదానికి డ్రైవరే కారణమని పదేళ్ళ వరకు జైలు శిక్ష, రూ. 10 లక్షలు జరిమాన విధించడం, తదితర అనేక దుర్మార్గమైన శిక్షలకు మోడీ ప్రభుత్వం కారణమైందని, వెంటనే 2019 ఎం.వి యాక్ట్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంస్థాగత కార్యక్రమాలను చర్చించి,నూతన నాయకత్వాన్ని ఎన్నుకొని, భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొనుటకు జరుగుతున్న మోటారు రంగ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డి.నూనేశ్వరరావు, రేసు అంజయ్య, జగన్, మల్లేష్, శ్రీకాంత్, రమేష్, మధు, చంటి, సురేందర్, రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
బుధవారం 17, జులై 2024

# కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వరరావును సన్మానించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు




కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన రాయల నాగేశ్వరరావుకు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేషన్ చైర్మన్ గా పదవి భాధ్యతలు చేపట్టిన తర్వాత ఖమ్మం వచ్చిన రాయల కు మామిళ్లగూడెంలో ఉన్న వీవీసీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సభలో పాల్గొన్న నాగా సీతారాములు ఆయనకు శాలువా కప్పి సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, ఖమ్మం పట్టణ అధ్యక్షులు జావీద్, ఖమ్మం మేయర్ నీరజ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య, కాంగ్రెస్ నాయకులు సంభాని చంద్రశేఖర్, పోట్ల నాగేశ్వరావు, బాలసాని లక్ష్మినారాయణ, తుంబూరు దయాకర్ రెడ్డి, మురళి, వెంకటేశ్వరరావు, ధర్మారవు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శేఖర్ గౌడ్, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు బొందయ్య, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు వేణు, ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, వెంకట్, జిల్లా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు జలాలను ఏజెన్సీకి అందించాలి

**- తెలంగాణ జలసాధన సమితి కన్వీనర్ గోవర్ధన్**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్న్యూస్) – సీతారామ ప్రాజెక్టు జలాలను భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు వర్తింపజేయాలని ఏజెన్సీ మండలాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, రోల్లపాడు చెరువును రిజర్వాయర్గా మార్చాలని తెలంగాణ జలసాధన సమితి కన్వీనర్ నైనాల గోవర్ధన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ పరిధిలోని అయితా ఫంక్షన్ హాల్లో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీలు నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు.ప్రతి ఎకరానికి సాగునీరు అందించే ప్రాజెక్టుగా సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు ఉంటుందని, అందులో భాగంగానే ఇల్లెందు నియోజకవర్గం సస్యశ్యామలమవుతుందని కేసిఆర్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేసిందన్నారు.రోళ్లపాడు చెరువును రిజర్వాయర్ గా మార్చి దాని నుండి బయ్యారం చెరువుతోపాటు డోర్నకల్, పాలేరు నియోజకవర్గాలకు కూడా నీరందిస్తామని ప్రాజెక్ట్ డిపిఆర్ లో ప్రకటించారన్నారు. సీతారామ ప్రాజెక్టులో కీలక రిజర్వాయర్గా మారే రోళ్లపాడు చెరువులోనే 2016 ఫిబ్రవరి 16న ముఖ్యమంత్రి కేసీఆర్ ఈప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు.ఏజెన్సీ తలాపున ప్రవహించే గోదావరి నదిపై నిర్మించే ఈ ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రథమ ప్రాధాన్యతగా ఏజెన్సీ సాగునీటి అవసరాలు తీర్చేదిగా ఉండాలన్నారు. ప్రాజెక్టుల పేరుతో కార్పొరేట్ కంపెనీలకు పాలకులు ప్రజల సొమ్మును దోచిపెడుతున్నారని విమర్శించారు. అందుకే కాలేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని అన్నారు.సీతారామ ప్రాజెక్టు నీళ్లను సాధించుకునే వరకు ప్రజల ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్)రాష్ట్ర అధ్యక్షులు వి.కోటేశ్వరరావు, సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ ఖమ్మం, వరంగల్ జిల్లాల ఏరియా కమిటీ నాయకులు గౌని ఐలయ్య మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు జలాలకై ఆందోళన కార్యక్రమాలు నిర్వహించా మన్నారు. కేవలం నాగార్జునసాగర్ ఆయకట్టు స్థిరీకరణ కోసం అవసరమైన పనులకే టెండర్లు నిర్వహించి గుట్టు చప్పుడు కాకుండా పనులు చేసుకుపోతున్నారు.కానీ ఇక్కడి నీటిని ఇక్కడ ఏజెన్సీ ప్రాంతానికి ఇవ్వకుండా నాగార్జునసాగర కాలువలకు అనుసంధానం చేసి మైదాన ప్రాంతానికి తీసుకెళ్తుంటే ప్రజాప్రతినిధులు నోరు విప్పడం లేదన్నారు. డిపిఆర్ లో ప్రకటించిన ఆయకట్టును కూడా తగ్గించి,ఏడు సంవత్సరాలు క్రితం శంకుస్థాపన చేసిన రోళ్ళపాడు చెరువును, సాగునీటితో పాటు ఉక్కు పరిశ్రమ నీటి అవసరాలను కూడా తీరుస్తుందని చెప్పిన బయ్యారం చెరువును డిజైన్ నుండి తొలగిస్తుంటే ప్రజా ప్రతినిధులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. అధికార కాంగ్రెస్ పార్టీలో అదే స్థానాల్లో వున్నారని,ఆంధ్రప్రదేశ్లో జరిగిన జలదోపిడిని మించి జరుగుతున్న సీతారామ ప్రాజెక్టు నీటి మళ్లింపును వీరు ఎలా సమర్థిస్తున్నారని అన్నారు.టీఆరెస్ ఏజెన్సీ ప్రాంతానికి చేసిన అన్యాయాన్ని సరిచేయాల్సిన కాంగ్రెస్ అంతకు మించిన ద్రోహానికి పాల్పడుతోందన్నారు. రోళ్ళపాడును రిజర్వాయర్ గా మార్చి సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఏజెన్సీ ప్రాంతానికి సాధించుకునేందుకు ఐక్యంగా పోరాడుతామన్నారు. ఏఐకెఎమ్ ఎస్ జిల్లా అధ్యక్షులు బట్టు ప్రసాద్,న్యూ డెమోక్రసీ ఇల్లందు మండల కార్యదర్శి మోకాళ్ళ రమేష్ అధ్యక్షతన జరిగింది. ముందుగా న్యూడెమోక్రసీ కార్యాలయం నుండి ఆమ్ బజార్ మీదుగా జగదంబ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు న్యూడెమోక్రసీల రాష్ట్ర, జిల్లా నాయకులు ఆవునూరి మధు, జడ సీతారామయ్య, మండల వెంకన్న, బండారి ఐలయ్య, మోకాళ్ళ మురళీకృష్ణ, తుపాకుల నాగేశ్వర రావు, నందగిరి వెంకటేశ్వర్లు, ఆదివాసి ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, రాష్ట్ర కన్వీనర్ స్వర్ణపాక నాగేశ్వరరావు, ఎండి.రాసుద్దిన్, బూర్క వెంకటయ్య, ఎం.యాకన్న, ఊకె పద్మ, రామగిరి బిక్షం, కొక్కు సారంగపాణి, హెచ్.లింగ్య, పొడుగు నరసింహారావు, డి.ప్రసాద్, కల్తీ వెంకటేశ్వర్లు, ఎట్టి నరసింహారావు, తోడేటి నాగేశ్వరరావు, సరోజన, ఆదిలక్ష్మి, ఉమా, భూలక్ష్మి, భూక్య హర్జ, నోముల భానుచందర్, అరెం నరేష్, బచ్చలి సారయ్య, ముసలి సతీష్, గంగారపు బిక్షం, బానోతు నరసింహ తదితరులు పాల్గొన్నారు.







## లక్కా రాజేశ్వరరావు కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన పెండ్యాల హరికృష్ణ




ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-అనారోగ్యంతో మృతి చెందిన 17వ వార్డుకు చెందిన లక్క రాజేశ్వరరావు కుటుంబానికి స్థానిక సంఘ సేవకుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెండ్యాల హరికృష్ణ ముదిరాజ్ రూ.5 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి నివాసం గ్రూప్ కమిటీ సభ్యులు బెల్లంకొండ శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు మేకల శ్యాం మాదిగ, పెండ్యాల సురేష్, సయ్యద్ జియా, ఆలేటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల లోపు చిన్నారులను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలి -సిడిపిఓ మంగతార



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- ఐదేళ్ల లోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సిడిపిఓ మంగతార సూచించారు. అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్లో ప్రదర్శన నిర్వహించిన అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జవ్వాజి పద్మ, విద్యార్థులు, చిన్నారులు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం ను సన్మానించిన తొలి దశ ఉద్యమ నాయకుడు డాక్టర్ తిప్పన సిద్దులు

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-తెలంగాణ తొలి దశ ఉద్యమనాయకుడు, ప్రొఫెసర్ డాక్టర్ తిప్పన సిద్ధులు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటాలు చేసిన అనేకమంది ఉద్యమకారులను ఈ సందర్భంగా గుర్తు చేశారు. తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసిన కోరం కనకయ్య నియోజకవర్గ ఎమ్మెల్యేగా రెండోసారి గెలవడం శుభసూచకమని సిద్ధులు కితాబు ఇచ్చారు. తాను ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా పనిచేసిన రోజుల్లో కోరం కనకయ్య చాలా దగ్గరగా ఉండేవాడని, ఎప్పుడు ప్రజా సమస్యలపై పోరాడేవాడని అన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కృష్ణ, కోరం సురేందర్, గొడుగు వేణు తదితరులు పాల్గొన్నారు.



# నర్సరీలకు ప్రభుత్వం ఉచిత కరంట్ అందించాలి



– అవీవ్ నర్సరీ యజమాని.. భరద్వాజ రాంబాబు

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని గత 30 సంవత్సరాలుగా పలు గ్రామాల ప్రజలకు ఉపాధిని కల్పిస్తూ స్వచ్ఛమైన వాతావరణాన్ని అందిస్తున్న నర్సరీలకు ప్రభుత్వం ఉచితకరెంటును అందించి నర్సరీల యాజమాన్యాలకు చేయూత నివ్వాలని మందలపల్లి అవీవ్ నర్సరీ యాజమాని భరద్వాజ రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. ఈ క్రమంలోనే ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో నర్సరీలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను అందిస్తుందని అదే క్రమంలో దమ్మపేట, అశ్వరావుపేట ప్రాంతాల్లో ఉన్న నర్సరీలకు కూడా ప్రభుత్వం ఉచిత విద్యుత్తును అందించి నర్సరీలు అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితులలో నర్సరీల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని దీనికి తోడు నర్సరీ యాజమాన్యాలకు కరెంట్ బిల్లులు గుదిబండలా మారాయనన్నారు. నిత్యం వందల సంఖ్యలో కూలీలకు ఉపాధిని కల్పిస్తూ వారి కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉంటూ నర్సరీ వ్యవస్థతో ప్రజలకు భరోసా కల్పిస్తూ పలు సమస్యలను ఎదుర్కొంటున్న నర్సరీల యాజమాన్యాలకు ప్రభుత్వం ఆసరా కావాలని ఆయన ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఈ ప్రాంతం నుండి పలు రకాల మామిడి, జీడి, సపోటా జామ లాంటి పండ్ల మొక్కలు వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంటాయని అశ్వరావుపేట, దమ్మపేట మండలాల నర్సరీలలో మొక్కలు నాణ్యతకు మారుపేరుగా ప్రసిద్ధి చెందాయన్నారు. మండలంలో ఉన్న కొన్ని నర్సరీలు ప్రస్తుతం కరెంటు బిల్లులు కట్టుకోలేని పరిస్థితులను ఎదుర్కొంటున్నయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దిశలోనే ప్రభుత్వ పాలకులు నర్సరీలను ఆదుకోవాలని ఆయన కోరారు.

## పాల్వంచ నివాసి మధుసూదన్ రెడ్డికి ఫోబ్స్ ఎడిషన్ లో అరుదైన గుర్తింపు



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచ పట్టణానికి చెందిన వై మధుసూదన్ రెడ్డికి ప్రపంచవ్యాప్తంగా ఫోబ్స్ ఎడిషన్ లో ప్రాధాన్యత లభించింది. పాల్వంచ, ఏజెన్సీ ప్రాంతాలలో విద్యా వ్యాప్తికి చేసిన కృషి, ఫార్మా షూటికల్ రంగంలో స్వతంత్రంగా హైదరాబాదులో సంస్థను స్థాపించి ఫార్మాసూటికల్ రంగంలో ఎన్నో పరిశోధనలు జరిపిన మధుసూదన్ రెడ్డి సేవలను గుర్తించిన ప్రముఖ అంతర్జాతీయ ఫోబ్స్ మ్యాగజైన్ ఆయనకు ప్రత్యేక గుర్తింపును అందజేసింది. సూదన్ రెడ్డి సామాజిక కార్యకర్తగా అనేక రంగాల్లో విశేష సేవలు అందించి ఎంతోమందికి ఉపాధి కల్పించడంతోపాటు, సమాజ సేవలో ప్రముఖంగా పాల్గొన్న మధుసూదన్ రెడ్డి గుర్తింపు పొందటాన్ని పట్టణంలోని ఆయన మిత్రులు శ్రేయోభిలాషులు శు భాకాంక్షలు తెలిపారు. పాల్వంచలో కీర్తిశేషులు కె లక్ష్మారెడ్డి స్థాపించిన విద్యాసంస్థలు తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలతో పాటు దేశవ్యాప్తంగా చేసిన విశేష సేవలకు గుర్తింపుగా ఫోబ్స్ మాక్సిన్ లో గుర్తింపును సంతరించుకుంది.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న పాలకులు

**–కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి**

**– కంచర్ల జమలయ్య**

**–ఈనెల 29న ఏఐటీయూసీ మండల మహాసభకు పిలుపు**

జూలూరుపాడు, సూర్య ( మేజర్ న్యూస్)– కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలతో కార్మికులు సాధించుకున్న హక్కులను హరించే ప్రయత్నం సాగుతుందని, కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐటియుసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం వలమల్ల సామేలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కంచర్ల జములయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదానీ,అంబానీ కార్పొరేట్ సంపన్నులతో కుమ్మక్కై జాతీయ సంపదను దోచి పెట్టేందుకు కేంద్రం కుట్ర చేస్తుందన్నారు. కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాసే ప్రయత్నాన్ని అడ్డుకోవాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను తక్షణమే చెల్లించాలని, మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు.ఈనెల 29న జూలూరుపాడు మండల కేంద్రంలో జరగబోయే ఏఐటియుసి మహాసభ కు కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు,గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి భూక్య శ్రీను, ఏఐటీయూసీ నాయకులు గార్లపాటి వీరభద్ర, పత్తిపాటి మహేష్,షేక్ బుడెన్ పాషా,పత్తిపాటి యోహాను గార్లపాటి శివకృష్ణ, నల్లగట్ల జమలయ్య, బాపట్ల పూర్ణచంద్రరావు, వెంకటేశ్వర్లు, కిలారి నరేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)మండల పరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.కొత్తగూడెం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రోకటి సురేష్,రామిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో 20 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.మాజీ మైనార్టీ మండల అధ్యక్షుడు షేక్ సుభాని,మాజీ ఉప సర్పంచ్ కంబాలపల్లి మహేష్ లకు ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా అహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాపిన్ని జనార్ధన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# బియస్.యన్.యల్ సిమ్ మేళాకు అపూర్వ స్పందన



చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లా కేంద్రంలో బియస్.యన్.యల్ ఉద్యోగులు ఏర్పాటు చేసిన ఫ్రీ సిమ్ మెగామేళాకు అపూర్వ స్పందన లభించింది. గత 5 రోజుల నుండి ఏర్పాటు చేసిన ఫ్రీ సిమ్ మెగా మేళాలో సుమారు 400 మంది కొత్త మొబైల్ వినియోగదారులు, 150 మంది వినియోగదారులు వేరే నెట్వర్క్ నుండి పోర్ట్అవుట్ ద్వారా బియస్.యన్.యల్ నెట్వర్క్ లోకి మారడం జరిగింది. ఈ విధంగా సుమారుగా 550 మంది కొత్త మొబైల్ వినియోగదారులు బియస్.యన్.యల్ నెట్వర్క్ లోకి రావడం జరిగింది. ఈ మెగామేళాలో వినియోగ దారులకు బిఎస్ఎన్ఎల్ 4జి సిమ్ కార్డును ఉచితంగా ఇస్తున్నారు. అదేవిధంగా కేవలం రూ.108 లకే 28 రోజుల పాటు అన్ లిమిటెడ్ మొబైల్ కాల్స్, ప్రతిరోజూ 1జిబి డేటా, ప్రతిరోజూ 100 ఉచిత ఎస్ఎంఎస్ లభించును. కేవలం రూ. 249 లకే 45 రోజుల పాటు అన్ లిమిటెడ్ మొబైల్ కాల్స్, ప్రతిరోజూ 2 జిబి డేటా, ప్రతిరోజూ 100 ఎస్ఎంఎస్ ఉచితంగా లభించును. ఈ విధంగా భారత ప్రభుత్వ రంగ టెలీకాం సంస్థ అయినా బిఎస్ఎన్ఎల్ చాలా చౌక ధరలకే తమ మొబైల్ వినియోగ దారులకు 4జి సేవలను అందిస్తుంది. కావున వినియోగ దారులు ఈ అద్భుత అవకాశాన్ని ఉపయోగించు కోవాలి. ఈ సిమ్ మెగామేళాలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు డిఈ సుభాష్, ఎస్డిఈ సక్రు, జెటిఓ అశోక్, సందీప్, ఆఫీస్ సూపరింటెండెంట్ శివరాంజీ, జెఈ జైపాల్‌రెడ్డి, మాన్‌సింగ్, నిరంజన్, రాంకుమార్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఎస్ఐగా నాగుల్‌మీరా పఠాన్



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు టౌన్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్‌గా నాగుల్ మీరా పఠాన్‌ను నియమించారు. 2020 బ్యాచ్ కి చెందిన పఠాన్ గతంలో ఏడూర్ల బయ్యారం, అశ్వాపురం, కొత్తగూడెం వన్ టౌన్‌లో విధులు నిర్వహించారు. ఈ మేరకు ఆయన మంగళవారం రిపోర్టు చేసినట్లు సిఐ బత్తుల సత్యనారాయణ తెలిపారు.

## పాల్వంచ పట్టణంలో డ్రైన్ల నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి

**–రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచ పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో డ్రైన్ల నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు మున్సిపల్ అధికారులను కోరారు. మంగళవారం పాల్వంచ మున్సిపాలిటీలోని శివనగర్, గట్టాయిగూడెం ప్రాంతాలకు చెందిన కేటిపిఎస్ కార్మికులతో పాటు కొత్వాల మున్సిపల్ కమీషనర్ అజ్మీరాస్వామిని కలిశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వలన లోతట్టు ప్రాంతాలైన రాతిచెరువు బంజారా, శివనగర్ ప్రాంతాల్లో డ్రైన్ల లేకపోవడం వలన ఇండ్లలోకి నీరు చేరి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎక్కువగా ఆయా ప్రాంతాల్లో కార్మికులు నివసిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో వర్షపాతం ఎక్కువగా ఉండటం వలన ప్రాంతాలు జలమయ్యే ప్రమాదం ఉన్నందున, కచ్చా కాలువలలో పూడిక తీయించి, వర్షపు నీరు నిల్వలేకుండా చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అజ్మీరా స్వామి, డిఈ మురళి, కేటిపిఎస్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



# భేషరతుగా రైతుల రుణాన్ని మాఫీ చేయాలి

**– రైతుభరోసా అర్హత 15 ఎకరాలకు పరిమితిని నిర్ణయించాలి**
**–ఏఐకెఎస్ జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాధం**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– రైతులు తీసుకున్న రుణాలపై ఎలాంటి పరిమితులు విధించకుండా పూర్తి స్థాయిలో ఒకే దఫా రుణాలు మాఫీ చేయాలనీ, రైతుభరోసా అర్హత పరిమితిని 15 ఎకరాలకు పెంచాలని ఏఐకెఎస్ అనుబంధ తెలంగాణ రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాధం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐకెఎస్ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో మంగళవారం జరిగిన జిల్లా నూతన కార్యవర్గ తొలి సమావేశంలో అయన మాట్లాడారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరైందికాదని, రేషన్ కార్డు నిబంధను తొలగించి ప్రతిఒక్కరికి రుణమాఫీ చేయాలని కోరారు. కౌలు రైతులకు సరైన గుర్తింపు లేకపోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని, కౌలురైతులకు కూడా రైతుబంధు అమలు చేయడంతోపాటు రుణాలు అందించాలని కోరారు. సాగులో ఉన్న పోడు రైతులకు పట్టాలు మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసు మేరకు రైతులకు గిట్టు బాటు ధర అమలు చేయాలనీ కోరారు. వ్యవసాయ యంత్రాలు, యెరుగువులు, పురుగుమందులు పూర్తిస్థాయిలో సబ్సిడీ అందించాలని కోరారు. భూముల సర్వే చేపట్టి రైతులకు పూర్తి హక్కులు కల్పించాలని కోరారు. 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, చిరుమామిళ్ల వెంకటేశ్వర్ రావు, చంద్రగిరి శ్రీనివాసరావు, పూర్ణచందర్ రావు, కుమారి హన్మంతరావు, తాళ్లూరి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్ ఎస్‌సి ,ఎస్‌టి. వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– కేటీపీఎస్ ఎస్సీ, ఎస్‌టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (621/2014) కేటీ పీ ఎస్ –5,6 స్టేజ్ సెంట్రల్ బాడీ స్టేట్ ప్రెసిడెంట్ దాసరి శ్యాం మనోహర్, సెక్రటరీ జనరల్ మేడిరమేష్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కూరపాటి రమేష్, జెన్కోప్రెసిడెంట్ మేకల నాగరాజు, సెక్రెటరీ టి .రమేష్ అధ్యక్షతన వీరిఆదేశాల మేరకు నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగినది. రీజినల్ ప్రెసిడెంట్ వరకూటి శ్రీనివాస్ డీఈ, రీజనల్ సెక్రటరీ నాగెల్లిరాజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పోడెం కృష్ణలను ఎన్నుకోవడం జరిగినది. అనంతరం ఈ నూతన బాడీని సిఈ కి పరిచయం చేయటం జరిగింది.

# మాదిగలకు ఎంపి సీటు కేటాయించడకపోవడమే కాంగ్రెస్ పార్టీ ఓటమికి కారణం

**–కురియన్ కమిటి రిపోర్టు అబద్ధం**
**–మాదిగ జేఏసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు**



కాంగ్రెస్ ఎం.పి.ల ఓటమిపై ఇటీవల కాంగ్రెస్ జరిపిన కురియన్ కమిటి ద్వారా వచ్చిన రిపోర్టు అబద్ధమని మాదిగ జేఏసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో విలేఖర్లతో జోగారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెద్ద కులం దాదాపు 80 లక్షలు అయ్యిన మాదిగలకు కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎం.పి.సీటు కూడా ఇవ్వకపోవడం వల్లనే 17 ఎంపి సీట్లకు, 8 ఎంపి మాత్రమే పరిమితం అయ్యిందన్నారు. బిఆర్‌యస్ పార్టీకి, వ్యతిరేకంగా మాదిగలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసికొనివచ్చి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తే, అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో 17 ఎం.పి.సీట్లకు, ఒక్క ఎంపి సీటు ఇవ్వకుండా మాదిగలకు మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలో ఉండి ఎక్కువ ఎంపి సీట్లు గెలవకపోటానికి గల కారణం పై, కురియన్ కమిటి ఇచ్చిన నివేదిక సరియైనకాదన్నారు. కేవలం మాదిగలకు ఒక్క ఎం.పి.సీటు ఇవ్వకపోవడం ప్రధాన కారణం అని అన్నారు. మాదిగల ఓటు బ్యాంకు ద్వారా అధికారంలోని వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాదిగలకు న్యాయం చేయాలని కోరారు. ఏకపక్షంగా ఈ ఎన్నికలలో ఎంయల్ఏ సీటు, ఎంపి సీటు, ఆఖరికి ఉప ఎన్నికలో ఎంయల్ఏ సీటు రేసులో ఉన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,తెలంగాణ రాష్ట్ర సాధన విద్యార్థి జేఏసి చైర్మన్, మాదిగ సామాజిక వర్గం డా. పిడమర్తి.రవి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శక్తి వంచన మేరకు పనిచేసారన్నారు. అలాంటి వ్యక్తినీ కూడా కాంగ్రెస్ పార్టీ గుర్తించక పోవడం, కాంగ్రెస్ పార్టీకి మాదిగల పై ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో తెలుస్తుందని విమర్శించారు. ఇప్పటికైన కాంగ్రెస్ పార్టీ మాదిగలకు నామినేటెడ్ పదవులలో అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరారు.

## విద్యతోనే ఉజ్వల భవిషత్

**–వార్డు కౌన్సిలర్ నేరెళ్ల సమైఖ్య**




కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్‌న్యూస్) – విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, పిల్లల తల్లిదండ్రుల్లో తమ పిల్లలను బడిబాట పట్టించాలని 30వ వార్డు కౌన్సిలర్ నేరెళ్ల సమాఖ్య అన్నారు. బడిబాట కార్యక్రమంలోభాగంగా మంగళవారం 30వ వార్డు పరిధిలోని మధురభస్తిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సమైఖ్య మాట్లాడుతూమహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆదేశాలమేరకు వార్డులో కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. మూడు సంవత్సరాలు దాటిన పిల్లల్ని అంగన్వాడి ప్రీ ప్రైమరీ స్కూళ్లలో చేర్పించి మానసిక ఒత్తిడి లేని విద్యను అందించాలని కోరారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకి అందించడంలో ప్రోత్సహించాలని ఆమె తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఆటపాటలతో ఆనందంగా పిల్లలు ఇష్టపూర్వకంగా చదువులు నేర్చుకుంటారని ఆమె పేర్కొన్నారు. అనంతరం అంగన్వాడీ సెంటరులో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ సీత, నేరెళ్ల శ్రీనివాస్, మిర్యాల సుధాకర్, సుధారాణి, పూలమ్మ, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



# విష జ్వరాలు ప్రబలకుండా హెల్త్ క్యాంపులు నిర్వహించాలి - జాటోత్ కృష్ణ డిమాండ్




కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–ఏజెన్సీ ప్రాంతాల్లో వర్షాకాలంలో విష జ్వరాలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తగూడెం పార్టీ కార్యాలయం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాల సీజన్ కావడంతో ఏజెన్సీ ప్రాంతంలో విశ్వ జ్వరాలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నందున ప్రభుత్వ వైద్యాధికారులు తక్షణమే గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. అదేవిధంగా గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారులు,గ్రామ కార్యదర్శిలు పారిశుద్ధ పనులను ఎప్పటికప్పుడు చేపట్టి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన కోరారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలు నివసిస్తున్న ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడు పర్యటిస్తూ గ్రామాల్ని ఆరోగ్యకరంగా ఉంచేందుకు తగు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఇప్పటికే ఏజెన్సీ ప్రాంతాల్లో విష జ్వరాలను బారిన పడి అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారుమలేరియా డెంగ్యూ టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కృష్ణ కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా డివిజన్ నాయకులు ఏదులాపురం గోపాలరావు, బానోత్ ధర్మ, గూగుల్ రామచందర్, పెద్ద బోయిన సతీష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.